RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 205 ISSUE NO : 205 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, ఫిబ్రవరి, 7, 2026 Saturday, February,7, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4/-



## మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు
# చుక్కెదురు
### ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత

చెన్నై, ఫిబ్రవరి6 : మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015–16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1. 50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 2015–16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది.



రాయపూర్, ఫిబ్రవరి6: మహారాష్ట్ర – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయి స్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగి న ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీప్రాంతంలో మావో యిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటె లిజెన్స్ సమాచారం అందడం తో.. పోలీసులు, భద్రతా బలగాలు గురు వారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవి లోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యా యి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు.

## గడ్చిరోలిలో మరోమారు
# కాల్పులు
### ముగ్గురు మావోయిస్టుల మృతి



## జయలలిత ఆస్తులు
# వేలం

చెన్నై, ఫిబ్రవరి 6,: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత జయలలిత ఆస్తులపై ఆదాయ పన్ను శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పన్ను చెల్లించకపోతే ఆస్తులను వేలం వేస్తామని మద్రాస్ హైకోర్టుకు ఐటీ శాఖ వివరించింది. జయ ఆస్తులకు సంబంధించి ఐటీ శాఖకి సుమారు ఇరవై కోట్లు పన్ను చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో జయ వారసు లుగా ఉన్న దీప, దీపక్ ఇద్దరికి పన్ను చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు పంపించింది. ఐటీ శాఖ పంపించిన నోటీసు లకు వ్యతిరేకంగా జయ మేనకోడలు దీప, మేనల్లుడు దీపక్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. కాగా, జనవరి నెలాఖరు వరకు చెల్లించాల్సి ఉన్న ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను సుమారు ఇరవై కోట్లకిపైగా ఉందని ఐటీ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు కోటి పన్నెడు లక్షల వరకు మాత్రమే చెల్లించినట్టు ఐటీ అధికారులు కోర్టుకు తెలిపారు. అవినీతి కేసుకు సంబంధించి జయ ఆస్తులను సీజ్ చేశాం కాబట్టి ఆదాయపు పన్ను , ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆ ఆస్తులను వేలం వేస్తామని కోర్టుకు ఐటీ శాఖ స్పష్టం చేసింది.



## సిగాచీ మృతుల కుటుంబాలకు
# మోసం
### ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తా
### సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్

**సంగారెడ్డి, ఫిబ్రవరి6,తెలంగాణ దిశ :** సిగాచీ బాదిత కుటుంబాలకు కోటి ఇచ్చినట్లు రుజువు చూపితే తాను రాజకీయాల నుంచి వైదొలుగతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించ గా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు.





## రెపోరేట్‌లో కానరాని
# మార్పులు
### యధాతథంగా ద్రవ్యపరపతి విధానం
### ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపె ట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది.



**మెదక్, ఫిబ్రవరి6,తెలంగాణ దిశ :** అత్యంత వైభవంగా జరిగే రెండో అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత మహాజాతరకు ముహూర్తం ఖరారైంది. ఏడు పాయల మధ్య వెలిసిన ఆ వనదుర్గమ్మ కు శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహిస్తారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం , ఆలయ కమిటీ సర్వ సిద్ధం చేస్తోంది. మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి, అమ్మవారి పాదాల చెంత నుంచి ప్రవహించే ఈ పవిత్ర క్షేత్రానికి ఏటా కోట్లాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఈ ఏడాది కూడా జాతరలో భాగంగా మొదటి రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు మంజీరా నది పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారిని దర్శించుకోనున్నారు.




## ఏడుపాయలలో శివరాత్రి జాతర
### 15 నుంచి 17 వరకు నిర్వహణ

## లోయలో పడ్డ పెళ్లి బస్సు..
# ఎనిమిది మంది మృతి

నేపాల్ : నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైతాడి జిల్లాలో గురువారం రాత్రి జరిగిన బస్సు ప్రమాదంలో ఎనిమిది మంది అక్కడికక్కడే మృతి చెందారు. సుమారు 60 మందితో వెళ్తున్న ఈ బస్సు కొండ ప్రాంతంలోని మలుపులో నియంత్రణ కోల్పోయి లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 45 మందికి పైగా గాయపడగా, వారిలో 16 మంది పరిస్థితి విషమంగా ఉంది.

వీరందరినీ సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. అయితే, వధూవరులు వేరే వాహనంలో ప్రయాణిస్తుండటం తో వారు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే నేపాల్ సైన్యం, పోలీసులు, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టి క్షతగాత్రులను బయటకు తీశారు.



## పవన్ ప్రచారం ఓట్లు
# వచ్చేనా..!

**హైదరాబాద్, ఫిబ్రవరి 6,తెలంగాణ దిశ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి పవన్ కళ్యాణ్ సిద్ధమవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ తో ప్రత్యేకంగా సమావేశం అయిన తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు,కిషన్ రెడ్డి ఆయనను ప్రచారానికి ఒప్పించారు. ఒక జాతీయ పార్టీగా ఉన్న బీజేపీ,పక్క రాష్ట్రపు నాయకుడిని .. అదీ కూడా పోటీలో ఉన్న పార్టీ నేతను ప్రచా రానికి ఆహ్వానించడంపై రాజకీయవర్గాలు భిన్నంగా స్పందిస్తున్నాయి. తెలంగాణ బీజేపీ లో బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి వంటి బలమైన నేతలు ఉన్నప్ప టికీ..పవన్ కళ్యాణ్‌ను రంగంలోకి దించడం వెనుక ఆ పార్టీ సొంత నాయకత్వంపై నమ్మ కం కోల్పోయిందా? లేక ఇదొక వ్యూహాత్మక అడుగా? అనే చర్చ మొదలైంది..



## మేడారంలో రికార్డు స్థాయి హుండీ
# ఆదాయం

**వరంగల్,తెలంగాణ దిశ :** ఆసియా లోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ముగిసిన అనంతరం భక్తులు అమ్మవార్లకు సమర్పించుకున్న కాను కల లెక్కింపు ప్రక్రియ హనుమకొండ జిల్లాలో అత్యంత పకడ్బందీగా సాగు తోంది. హనుమకొండ జిల్లా కేంద్రం లో జరుగుతున్న ఈ లెక్కింపు ప్రక్రియ లో భక్తుల భక్తి చాటుతూ హుండీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. జాత ర ముగిసిన తర్వాత అమ్మవార్ల సన్నిధి లో ఉంచిన హుండీలను జిల్లా కేంద్రా నికి తరలించి, అధికారుల సమక్షంలో లెక్కిస్తున్నారు. తొలి విడతలోనే భారీ ఆదాయం తాజా సమాచారం ప్రకా రం, మేడారం జాతరకు సంబంధించి హుండీల లెక్కింపులో కీలక ఘట్టం పూర్తయ్యింది. ఈ రోజు జరిగిన లెక్కి ంపులో మొత్తం 125 హుండీల కౌం టింగ్ పూర్తి చేసినట్టు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు.

# ఎంప్యానల్ లేకుండానే అక్రిడిటేషన్ల నోటిఫికేషన్

## - జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్నచూపా...?

**హైదరాబాద్, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ)** :రాష్ట్రంలో అర్హత ఉన్న పత్రికలను ముందుగా ఎంప్యానల్ చేయకుండానే అక్రిడిటేషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం తీవ్ర వివాదానికి దారి తీస్తుంది. ఈ నిర్ణయం వెనుక పరిపాలనా అవసరమా? లేక చిన్న పత్రికలు, నిజమైన ఫీల్డ్ రిపోర్టర్లను పక్కన పెట్టే ప్రయత్నమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి చిన్న పత్రికలు, ఫీల్డ్ రిపోర్టర్లు అండగా నిలబడి ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చారని, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారని గుర్తు చేస్తున్నాయి. అలాంటి జర్నలిస్టులనే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యం చేస్తున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### ఎంప్యానల్ లేకుండా అక్రిడిటేషన్ల అంటే ఎవరికీ లాభం?

ఎంప్యానల్ అనేది కేవలం అధికారిక ప్రక్రియ కాదని, పత్రిక నిజమైనదా? క్రమం తప్పకుండా ప్రచురణ జరుగుతుందా? ఫీల్డ్‌లో పనిచేసే రిపోర్టర్లు ఉన్నారా? ప్రజా సమస్యలపై కథనాలు వస్తున్నాయా? వంటి అంశాలను జిల్లా డీపీఆర్ఓలు, ఐ అండ్ పీఆర్ పర్యవేక్షించాల్సి ఉంటుందని జర్నలిస్టులు చెబుతున్నారు. అయితే ఎంప్యానల్ లేకుండానే అక్రిడేషన్ ఇస్తే కేవలం పేపర్‌పై మాత్రమే ఉన్న పత్రికలు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే బినామీ మీడియా సంస్థలకే లాభం చేకూరే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. దీని వల్ల నిజంగా గ్రౌండ్‌లో పనిచేసే రిపోర్టర్లు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### చిన్న పత్రికలపై వివక్షా?

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చిన్న పత్రికలకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రశ్నించారని గుర్తు చేస్తూ, ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చిన్న పత్రికలను ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నిస్తున్నారు. పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే ప్రకటన ఖర్చుతో వందలాది చిన్న పత్రికలు బతకగలవని చెబుతూ, కోట్ల రూపాయల ప్రకటనలు పెద్ద పత్రికలకు ఇచ్చి చిన్న పత్రికలను ఎంప్యానల్ చేయకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శిస్తున్నారు.

### నచ్చినవారికి అక్రిడిటేషన్ల.. ప్రశ్నించేవారికి నిరాకరణ..?

సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమా..? అని జర్నలిస్టు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అర్హత ఉన్న చిన్న పత్రికలను ముందుగా ఎంప్యానల్ చేసి, ఆ తర్వాతే అక్రిడిటేషన్ల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే, ఇది మీడియా స్వేచ్ఛపై దాడిగా చరిత్రలో మిగిలిపోతుందని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టీజేఎస్ఎస్) హెచ్చరించింది. జర్నలిస్టులను చిన్నచూపు చూడడం ద్వారా కాదు, వారికి గౌరవం ఇచ్చినప్పుడే ప్రభుత్వం బలపడుతుందని టీజేఎస్ఎస్ సూచించింది.

# కాప్రాలో రెండు చోట్ల గంజాయి పట్టివేత



**కాప్రా, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ)** :కాప్రా ప్రాంతంలో గంజాయి విక్రయాలను అడ్డుకునేందుకు ఎస్టీఎఫ్ బీ టీమ్ చేపట్టిన తనిఖీల్లో గంజాయి పట్టుబడింది. ఎస్ టి ఎఫ్ బీ టీమ్ సబ్ ఇన్ స్పెక్టర్లు నాగరాజు, జ్యోతి సిబ్బందితో కలిసి కాప్రాలోని నేతాజీనగర్‌లో గంజాయి అమ్మకాలు జరుపుతున్న మంద రాహుల్ వద్ద నుంచి 131 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా కాప్రా వంపుగూడ ప్రాంతంలో మరో కేసులో 234 గ్రాముల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈ రెండు కేసుల్లో విశ్వనాథ్, మనోజ్, తనీష్, మంద రాహుల్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణలో నిందితులు ఒకరు మహారాష్ట్ర నుంచి, మరొకరు ధూళిపేట్ నుంచి గంజాయిని తీసుకువచ్చి కాప్రా పరిధిలో విక్రయాలు జరుపుతున్నట్లు వెల్లడైంది. నిందితుల వద్ద నుంచి మూడు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయిని కాప్రా ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్ల విజయంతోనే వార్డుల సమగ్ర అభివృద్ధి సాధ్యం

## - కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళలకు భద్రత, గౌరవం, స్వావలంబన
## - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు





**ఆలేరు, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ)** :కాంగ్రెస్ కౌన్సిలర్ల విజయం సాధిస్తేనే వార్డుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శుక్రవారం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, రాష్ట్ర కార్యదర్శి పావనిరెడ్డి తదితర నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీజేని బాలమణీ, ఎనిమిదవ వార్డు అభ్యర్థి పాము అనిత, ఒకటవ వార్డు అభ్యర్థి చింతలపని సునీత, 11వ వార్డు అభ్యర్థి జూకంటి సంపత్ ల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత, సామాజిక గౌరవాన్ని పెంపొందించే దిశగా అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా రోజువారీ ఖర్చులను తగ్గించడంతో పాటు ఉద్యోగ, విద్యావకాశాలు విస్తరించాయని తెలిపారు. మహిళలకు ఇందిరమ్మ చీరలు, రేషన్ కార్డులు, రూ 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, రుణ మాఫీ చర్యలతో మహిళలు చిన్న పరిశ్రమలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు ప్రోత్సాహం లభించిందన్నారు. ఆరోగ్య శ్రీ, మాతృ వందన పథకాలు ద్వారా గర్భిణీ మహిళలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం శక్తి డెస్కులు, షీ టీమ్స్ బలోపేతం, కఠిన చట్టాల అమలుతో మహిళలు భద్రంగా జీవించే వాతావరణం ఏర్పడిందన్నారు. విద్యార్థినుల కోసం స్కాలర్‌షిప్‌లు, వసతి గృహాల సదుపాయాలను ప్రభుత్వం విస్తరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే మహిళలకు నిజమైన న్యాయం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ఓటర్లను సునీతారావు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు సిద్ది లక్ష్మి, ఝాన్సీ, దీప, కవిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ స్వామివారిని తెలంగాణ స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్ దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి పుష్పార్చన చేయించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్రపటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు.
(కీసర, తెలంగాణ దిశ)

# మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల సందర్భంగా 11న సెలవు

## - పోలింగ్ 48 గంటలు ముందు మద్యం, కల్లు దుకాణాలు మూసి వేయాలి
## - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ)** :మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో పోలింగ్ సందర్భంగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించకునేందుకు ఈ నెల 11న ఆయా మున్సిపాలిటీల పరిధిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సెలవు ప్రకటించారు. మున్సిపల్ ఎలక్షన్ ల సందర్భంగా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, దుకాణాలు, కర్మాగారాల పనిచేసే సిబ్బందికి తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1988, ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1974 ప్రకారం ఈ నెల 11న వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలను కలెక్టర్ కోరారు.

### మద్యం, కల్లు దుకాణాలు మూసి వేయాలి

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ నిర్వహిస్తున్నందున సంబంధిత మున్సిపాలిటి పరిధిలో మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. మూడు మున్సిపాలిటీలలో ఎన్నికలు ముగియడానికి నిర్ణయించిన సమయానికి 48 గంటల ముందు పోలింగ్ ప్రాంతాలలో మద్యం, కల్లు దుకాణాల మూసివేయాలని కోరారు. స్వేచ్ఛ, పారదర్శకంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి తగిన సహాయ సహాకారం అందించాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశించారు. నిబంధనల ఉల్లంఘన, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

# గుట్టలో 12వ వార్డు బీజేపీ అభ్యర్థి మిర్యాల కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం





యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ) :మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బీజేపీ అభ్యర్థి మిర్యాల కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ తెలంగాణ మాజీ పారా మిలటరీ సంక్షేమ సంఘం (టీఈపీఎండబ్ల్యూఏ) ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఈపీఎండబ్ల్యూఏ రాష్ట్ర అసోసియేషన్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ పారా మిలటరీ జవాను మిర్యాల కృష్ణ ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. క్రమశిక్షణ, సేవాభావం, నిజాయితీతో పనిచేసే వ్యక్తికి ప్రజలు అవకాశం ఇవ్వాలని 12వ వార్డు ఓటర్లను కోరారు. మాజీ సైనికుడికి ఓటు వేసి ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. బీజేపీ అభ్యర్థి మిర్యాల కృష్ణ మాట్లాడుతూ తాను గెలుపొందితే వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు పేదల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే ప్రజాప్రతినిధిగా నిలుస్తానని పేర్కొన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో టీఈపీఎండబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు బూర సైదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం. దేవేందర్, అధికార ప్రతినిధి ఎం.ఎన్. రెడ్డి, నాయకులు జె. రవీందర్ రెడ్డి, బి. రవి, ఎ. రాజారాం, పోచమల్లు, కృష్ణ గౌడ్, సాంబశివ తదితరులు పాల్గొని ప్రజలను కలుసుకుంటూ బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేసారు. ప్రచార కార్యక్రమానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నాయకులు పేర్కొన్నారు.

# మహిళలపై దాడి చేసే సంస్కృతి బీఆర్ఎస్‌ది

## - డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ)** :మహిళలపై దాడులు చేయడమే బిఆర్ఎస్ పార్టీ సంస్కృతిగా మారిందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్‌పేట్ లో జరిగిన ఈ ఘటన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచార రథాన్ని అడ్డుకోవద్దని ప్రశ్నించినందుకే మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లపై దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. డబ్బు సంచులతో రాజకీయాలు చేయాలని బిఆర్ఎస్ నేత, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి చూస్తున్నారని, ఆయన రౌడీ రాజకీయాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. శాంతియుతంగా సాగుతున్న ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకోవడమే కాకుండా మహిళలపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లపై దాడులకు పాల్పడిన బిఆర్ఎస్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని, ఈ ఘటనలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉసిగొల్పిన మల్లారెడ్డిపై పోలీసులు కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. స్వంత ఇంటి బిడ్డనే గౌరవించే సంస్కృతి లేని గులాబీ పార్టీ నేతలు ప్రజలను ఎలా గౌరవిస్తారో చెప్పాలని వజ్రేష్ యాదవ్ ప్రశ్నించారు. మహిళలపై దాడులు చేసే పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు



**చర్లపల్లి, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సైనిక్ పురిలోని ఎమ్మెల్యే నివాసంలో బండారి లక్ష్మారెడ్డిని కలిసిన వారికి ఆయా కాలనీలలో మంజూరైన నిధులు గురించి వివరించారు. ఈసీ నగర్ లో రూ. 58 లక్షలు, డీసీ కాలనీలో రూ. 44 లక్షలుశ్రీ సాయి గణేష్ నగర్ లో రూ. 24 లక్షలు మంజూరైనట్లు వివరించారు. ఈ రోడ్లకు నిధులు మంజూరు కావడంతో కాలనీ వాసుల రాకపోకలు సులభమవుతాయని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని వారు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చొరవకు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, ఒడయ్య, రవి, దప్పు గిరి, కాసుల అనంత్ రాజ్, సతీ రెడ్డి, కోలా నరేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్, భిక్షపతి, పద్మిని, బొడిగే రాజు, కడియాల బాబు, శ్రీకాంత్ రెడ్డి, పి. మోహన్ మూర్తి, కె. రమణ్ కుమార్, బాల్‌రాజ్, మల్లేష్, శేఖర్, ప్రసాద్, రామకృష్ణ రెడ్డి, నరసింహా రెడ్డి, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# నాగారంలో ప్రభుత్వ భూమి పరిశీలన

**నాగారం, ఫిబ్రవరి 06 (తెలంగాణ దిశ)**:కీసర మండలంలోని నాగారం గ్రామంలో ప్రభుత్వ భూమి కేటాయింపుకు సంబంధించి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలన నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలనే ప్రతిపాదన నేపథ్యంలో నాగారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 574లో ఉన్న 2000 చదరపు గజాల విస్తీర్ణంలోని భూమిని అదనపు కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ తనిఖీలో కీసర తహసీల్దార్ యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమి స్థితిగతులు, హద్దులు, ప్రభుత్వ రికార్డుల అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీలో సర్వేయర్ వినయ్ కుమార్, ఆర్ఐ విశ్వనాథ్ కూడా పాల్గొన్నారు.



## సంపాదకీయం

### హిందువులు లక్ష్యంగా బంగ్లాలో దాడులు !

బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు. హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమార్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్షా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు. అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది. హిందువులపై ఇలాంటి హింసను విస్మరించలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడాపేర్కొంది శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందోఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు. విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హడీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హడీ హత్యానంతరం చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ సమాధిని సందర్శించి నివాళులర్పించారు. 19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షీ లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**- కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**







**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ) :**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జీ, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 2, 5, 6, 17, 20 వార్డులలో పార్టీ అభ్యర్థులు (షహనాజ సమీర్, సారిక, నవ్యశ్రీ, చంద్రమౌళి, వంటేరు కొండల్ రెడ్డి)ల విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఎన్నికలలో ప్రజలు ఓట్లు వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సన్న బియ్యం, ఉచిత కరెంటు, రైతు భరోసా, ఉచిత బస్సు వంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి స్థానిక కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

**- మజీద్‌పూర్‌లో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్**

**- ముఖ్య అతిథిగా తోటకూర వజ్రేష్ యాదవ్**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ) :**మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మజీద్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు హాజరయ్యారు. అలాగే రాష్ట్ర నాయకులు, అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు వంటి ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి ప్రజా పాలనకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్నర్ మీటింగ్‌లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, మహిళా నాయకులుతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన



కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లిలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని శుక్రవారం మహిళా శిశు అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రాంచంద్రన్ ఐఏఎస్ సందర్శించారు.

**- చర్లపల్లి, తెలంగాణ దిశ**

## మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

**భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన**

వాషింగ్టన్, : సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు- వెల్లడించారు.

రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ-వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ-లు నిర్వహించారు. ఈ భేటీ- అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు- ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

## రెడ్డి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**చర్లపల్లి, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ) :**చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో జైలు నుంచి ఎన్ఓసీ వచ్చే విధంగా కృషి చేసి స్టామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కోసం రూ. కోటి 26 లక్షల నిధులు మంజూరు చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీకి సంబంధించిన ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై కూడా ఎమ్మెల్యేతో సానుకూలంగా చర్చించారు. వాటి పరిష్కారానికి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రెడ్డి కాలనీ సమగ్ర అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఎమ్మెల్యేకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## ఏపీలో కొత్త పొత్తులు

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఏపీలో కమ్యూనిస్టులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కడతారా? అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రెండువైపుల నుంచి చర్చలు మొదలయ్యాయా? రెండు వైపులా ఇది ఆవశ్యమా? పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎన్డీఏలో తెలుగుదేశంతో పాటు జనసేన భాగస్వామ్య పక్షాలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉంది. వైసిపి ఒంటరి పోరాటం చేస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమి లో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరిస్తోంది. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి బిజెపి విషయంలో సానుకూలంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరాటం కంటే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం జగన్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఉన్న మధు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన అసలు పేరు మధుసూదన్ రెడ్డి గా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి బంధువు అ వుతారని కూడా ప్రచారంలో ఉంది. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో మధు అనారోగ్యానికి గురైతే పరామర్శించారు. అటు తరువాత సిపిఎం అనుబంధ పత్రికకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారీగా ప్రకటనలు కూడా వచ్చాయి. దీంతో గత పదేళ్లుగా జగన్ విషయంలో సిపిఎం పెద్దగా సౌండ్ చేయలేదు. కానీ సిపిఐ మాత్రం గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా గట్టిగానే స్టేట్మెంట్లు ఇచ్చిందిమారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్ పొత్తుల విషయంలో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఒంటరి పోరాటం చేయడం సాహసమే. అందుకే వామప క్షాలతో పొత్తు పెట్టుకోవడం మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎంపికయ్యారు. దీని వెనుక పొత్తు స్నేహం ఉన్నట్టు ప్రచారం సాగు తోంది. అయితే బిజెపికి జగన్ సానుకూలంగా ఉంటారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. అలాగే చంద్రబాబు పట్ల వామపక్షాలకు ఆ స్థాయిలో వ్యతిరేకతలేదు. కానీ ఇప్పుడు ఏపీలో రాజకీయ ఉనికి చాటుకోక తప్పదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కంటే ఏపీలో వైసీపీ బలంగా ఉంది. అందుకే ఆ పార్టీతో స్నేహం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి వామపక్షాలు. ఇప్పటివరకు ఒంటరి పోరాటం అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నినాదం.

## మహిళలపై దాడులే బిఆర్ఎస్ పార్టీ సంస్కృతి

**- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి**



**మేడ్చల్, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ) :**మహిళలపై దాడులు చేయడమే బిఆర్ఎస్ పార్టీ సంస్కృతిగా మారిందని మహిళా కాంగ్రెస్ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి తీవ్రంగా విమర్శించారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్‌పేట్‌లో మహిళలపై దాడి ఘటనను నిరసిస్తూ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బద్దినేని అనంతలక్ష్మితో కలిసి రాజనోళ్ల లక్ష్మి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అహంకారంతో మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడటం అత్యంత దుర్మార్గమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు మహిళలనే లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం వారి నిజ స్వరూపాన్ని వ్యాఖ్యానించారు. లాల్ గడి మలక్‌పేట్ ఘటనలో బాధిత మహిళలకు న్యాయం జరగాలంటే దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి, దోషులను చట్టపరంగా శిక్షించాలన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళల హక్కులు, భద్రత కోసం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని రాజనోళ్ల లక్ష్మి హెచ్చరించారు.

మహిళలపై దాడులను సహించేది లేదని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్ ఎన్ కె. దుర్గా,

జ్యోతి, జిల్లా కార్యదర్శి జి. శోభారాణి, సంయుక్త కార్యదర్శి సరస్వతి, మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షరాలు ఈగ శ్వేత, చర్లపల్లి డివిజన్ అధ్యక్షురాలు నీరజారెడ్డి ,కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, గుండ్ల పోచంపల్లి ఉపాధ్యక్షురాలు శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాలతో ఎదురుదెబ్బలు

వాషింగ్టన్: ఆదాయం పెంచుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇతర దేశాలపై కొరడా ఝులిపిస్తే.. ఆ దెబ్బ అమెరికా కంపెనీలకే తగులుతోంది. దీంతో అక్కడి వ్యాపార కంపెనీలు లబోదిబోమంటు న్నాయి. ఇది అమెరికాకు మేలు చేసేదెల ఉన్నా, ముందుగా తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అగ్రరాజ్యానికి చెందిన మెజారిటీ- కంపెనీలు చైనా నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండటమే అందుకు కారణం. చైనా నుంచి అత్యధిక సుంకాలు వసూలు చేయాలని వాషింగ్టన్ భావించగా.. బీజింగ్ కూడా తాము తక్కువ తినలేదని ప్రతీకార సుంకాలు విధించింది. దీంతో అమెరికా కంపెనీలే ఎక్కువగా నష్టపోనున్నాయని షాంఘైలోని అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ సర్వేలో మొత్తం 254 కంపెనీల్లో మూడోవంతు పాల్గొ న్నాయి. చైనాలో కొత్త సుంకాల వల్ల తాము అంచనా వేసిన ఆదాయం తగ్గుతుందని అవి పేర్కొన్నాయి. అయితే, బ్యాంకింగ్, కొన్నిరకాల ఇతర పరిశ్రమలు అమెరికా(÷ూఆ)కు ఎటు-వంటి ఎగుమతులు, దిగుమతులు చేయడం లేదు.



# ఎరుపు రంగు ముల్లంగిని మీరు ఎప్పుడైనా తిన్నారా..?

## దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

మనకు లభించే అన్ని రకాల కూరగాయల్లోనూ వివిధ వెరైటీలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ముల్లంగిలోనూ పలు రకాలు ఉంటాయి. మనకు ఎక్కువగా తెలుపు, ఎరుపు రంగులో ఉండే ముల్లంగి లభిస్తుంది. సాధారణంగా చాలా మంది తెలుపు రంగు ముల్లంగినే తింటారు. కానీ ఎరుపు రంగు ముల్లంగి వల్ల కూడా మనకు అనేక లాభాలు కలుగుతాయి. ఈ ముల్లంగిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఎరుపు రంగు ముల్లంగిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందుకనే అవి ఎరుపు రంగులో ఉంటాయి. కనుక ఈ ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. కనుకనే అవి ఆ రంగులో మనకు దర్శనమిస్తాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని దూరం చేస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. విటమిన్ సి వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. ఫలితంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే విటమిన్ సి సహాయంతో శరీరం కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి శాతం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి వల్ల దీన్ని తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి.

జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మెటబాలిజం మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఎరుపు రంగు ముల్లంగి కిడ్నీలు, లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయా అవయవాలు డిటాక్స్ అవుతాయి. వాటిల్లో ఉండే టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. దీంతో లివర్, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం ధారాళంగా, సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, మూత్ర సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

**బరువు తగ్గేందుకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు ఎరుపు రంగు ముల్లంగిని రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ ముల్లంగిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇలా ఎరుపు రంగు ముల్లంగిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. దీన్ని నేరుగా లేదా ఉడకబెట్టి ఎలా తిన్నా సరే లాభాలు కలుగుతాయి.

# ఆదుకునే అత్యవసర నిధి!




డబ్బు అవసరం.. ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియదు. వచ్చిన జీతం.. తిండి, ఇంటి కిరాయి, పిల్లల ఖర్చులకే సరిపోతుంది. ముఖ్యంగా మధ్య తరగతి జీవితాలన్నీ.. ఈఎంఐల చుట్టే తిరుగుతున్నాయి. ఇలాంటి సందర్భంలో అనుకోని సంఘటన ఎదురైతే 'అప్పు' తప్ప మరే దారీ కనిపించదు. ఆ అప్పు పుట్టాలన్నా.. నానా తిప్పలు పడాల్సిందే! అందుకే.. ప్రతి కుటుంబం తమ ఆదాయం నుంచే అత్యవసర నిధి (ఎమర్జెన్సీ ఫండ్)ను ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే.. అనుకోని సమస్య ఎదురైనా, ధైర్యంగా బయటపడొచ్చు.లక్ష్యం పెట్టుకోవాలి : అత్యవసర నిధి కోసం ఎంత డబ్బు కావాలో ముందే లక్ష్యంగా పెట్టుకోవాలి. అలాగే ఎన్ని నెలల్లో దాన్ని సమకూర్చుకోవాలో కూడా ముందే నిర్ణయించుకోవాలి.బ్యాంకు అకౌంట్ : ఈ అత్యవసర నిధి కోసమే ప్రత్యేకంగా ఒక బ్యాంకు అకౌంట్ తెరవాలి. ఆ అకౌంట్‌ను పేమెంట్ యాప్స్‌తో లింక్ చేయకూడదు. ఎందుకంటే.. ఆ అకౌంట్‌ను తరచూ చెక్ చేస్తుంటే, డబ్బులు విత్ డ్రా చేయాలనిపించే అవకాశం ఉంటుంది.ఆటోమేటిక్ ట్రాన్స్‌ఫర్స్ : సాలరీ అకౌంట్ నుంచి అత్యవసర నిధికి చెందిన అకౌంట్లోకి నెలనెలా ఆటోమేటిక్‌గా డబ్బు వెళ్లేలా ఏర్పాటుచేసుకోవాలి. అప్పుడు ప్రతినెలా గుర్తు పెట్టుకుని.. అకౌంట్లో డబ్బు వేయాల్సిన పని ఉండదుతెలివైన వాడకం: అనుకున్నంత అత్యవసర నిధి జమయ్యాక.. ప్రతి చిన్న విషయానికీ దానిని ఖర్చు చేయకూడదు. వైద్యపరమైన సమస్య లు, ఉద్యోగసమస్యలు ఉన్నప్పుడు మాత్రమేఉపయోగించాలి. అంతేతప్ప.నెలనెలా వచ్చే ఖర్చుకోసం వీటినిఎట్టిపరిస్థితుల్లోనూ వాడకూడదు.



### ఈ పండ్లు మీకు బయట ఎక్కడ కనిపించినా సరే విడిచి పెట్టకుండా

# తెచ్చుకుని తినండి..

పండ్లంటే చాలా వరకు తియ్యగానే ఉంటాయి. అవి తియ్యగా ఉంటాయి కాబట్టే వాటిని తినేందుకు ఎంతో మంది ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే కొన్ని రకాల పండ్లు అంత తియ్యగా లేకున్నప్పటికీ పోషకాలను మాత్రం అధికంగా అందిస్తాయి. అలాంటి పండ్లలో బేరి పండ్లు కూడా ఒకటి. వీటినే ఆంగ్లంలో పియర్ పండ్లు అని కూడా పిలుస్తారు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బేరి పండ్లు లేత ఆకుపచ్చ లేదా పసుపు రంగులో ఉంటాయి. లోపల తెల్లని గుజ్జు ఉంటుంది. ఇది అంత తియ్యగా ఉండదు. కానీ బోలెడు లాభాలను మాత్రం అందిస్తుంది. ఈ పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి.

**జీర్ణ సమస్యలకు..:** పియర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ పియర్ పండును తింటే సుమారుగా 6 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు పియర్ పండ్లను తరచూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పియర్ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**కొలెస్ట్రాల్ సమస్యకు..:** పియర్ పండ్లలో ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. పియర్ పండ్లు కాస్త తియ్యగానే ఉంటాయి. అయినప్పటికీ ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. అందవల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ ను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

**చర్మ సంరక్షణకు..:** పియర్ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీని వల్ల చర్మానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. చర్మం తన సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మృదువుగా మారి తేమగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. పియర్ పండ్లలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. పియర్ పండ్లను కొందరు తొక్క తీసి తింటారు. కానీఈ పండ్లను తొక్కతోసహా తినాల్సి ఉంటుంది. పియర్ పండ్ల తొక్కలోనూ అనేక పోషకాలు ఉంటాయి. కనుక ఈ పండ్లను తొక్కతో తింటే ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఇలా పియర్ పండ్లను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# క్షేమంగా వెళ్లిరండి..!

**వానాకాలం ప్రయాణాలు.. కొందరికి ఉత్సాహాన్ని అందిస్తాయి. మరికొందరిని అనారోగ్యాల బారిన పడేస్తాయి. మరీ ముఖ్యంగా.. గర్భిణులను మరింత ఇబ్బంది పెడుతాయి. ఈ సమయంలో వాళ్లు అత్యంత జాగ్రత్తగా మెలగాలని గైనకాలజిస్టులు సూచిస్తున్నారు. ప్రయాణాలు సాఫీగా సాగాలంటే.. కింది జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు.**



డాక్టర్ సలహా మేరకు: గర్భిణులు ప్రయాణాలు చేసేముందు గైనకాలజిస్టును కలవడం తప్పనిసరి. మొదటి, చివరి త్రైమాసికంలో ప్రయాణాలను విరమించుకోవడమే ఉత్తమం. గర్భధారణ సమస్యలు ఉన్నప్పుడు ప్రయాణాలు రద్దు చేసుకోవాలి. గర్భిణులు ఎక్కడికి వెళ్లినా మెడికల్ రిపోర్టులు, అత్యవసర ఫోన్ నంబర్లను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలి.

సరైన రవాణా: వానాకాలంలో రైళ్లు, బస్సుల్లో ప్రయాణించడం ఇబ్బందికరం. విమానంలో ప్రయాణించేటప్పుడు ఎయిర్‌లైన్స్ నిబంధనలను తప్పకుండా తెలుసుకోవాలి. గర్భం దాల్చిన 36 వారాల తరువాత విమానంలో ప్రయాణించకపోవడమే మంచిది. సొంత వాహనాల్లో వెళ్లడమే సురక్షితం.

ముందే తెలుసుకోండి: ప్రయాణాలకు సిద్ధమయ్యే ముందే.. వాతావరణ పరిస్థితులను తెలుసుకోండి. వెదర్ యాప్స్, వెబ్‌సైట్లను పరిశీలించండి. భారీ వర్ష సూచనలు ఉన్నప్పుడు ప్రయాణం వాయిదా వేసుకోవడమే మంచిది.

సౌకర్యంగా ఉండండి: వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల.. ప్రయాణాల్లో సౌకర్యవంతంగా ఉంటుంది. వాటర్‌ప్రూఫ్ జాకెట్లు, గొడుగు కూడా వెంట ఉంచుకోవాలి. తడిగా ఉన్న చోట జారి కిందపడిపోకుండా.. యాంటి స్లిప్ చెప్పులు వాడండి. శుభ్రత పాటించాల్సిందే: వానాకాలంలో ఎక్కువగా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు, జీర్ణ సంబంధ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే, పరిశుభ్రత తప్పకుండాపాటించాలి. చేతులుశుభ్రం చేసుకోవడానికి శానిటైజర్లు, టవల్స్, టిష్యూలు, టాయిలెట్ సీట్ డిస్ ఇన్‌ఫెక్టెంట్ స్ప్రే వెంట ఉంచుకోండి. పబ్లిక్ టాయిలెట్లకు వీలైనంత దూరంగా ఉండండి.

సమతుల ఆహారం: వానాకాలంలో బయటి ఆహారం తినకపోవడం మంచిది. ముందుగానే కోసిపెట్టుకున్న పండ్లు, సలాడ్లు, మూతలేకుండా ఉంచిన ఆహారం తినడం మంచిది కాదు. నూనె, మసాలాలు, ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారం తింటే.. లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఛాతీలో మంట, అజీర్ణం వంటివి ఇబ్బంది పెడతాయి. పరిశుభ్రమైన వాతావరణంలో చేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోండి.

# అందం కోసం.. అవి వాడొద్దు

ఆడవాళ్లు అందానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. అందునా.. ముఖ వర్చస్సుకు మెరుగులు దిద్దుకోవడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. ఇందుకోసం నానా రకాల సౌందర్య ఉత్పత్తులను ఆశ్రయిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్లకు క్యూ కడితే.. మరికొందరు ఇంటి చిట్కాలతోనే సరిపెట్టుకుంటారు. అయితే, కొన్ని సందర్భాల్లో తెలిసీతెలియకుండానే చిన్నచిన్న తప్పులు చేస్తుంటారు. ఏది పడితే అది ఇష్టారాజ్యంగా వాడేస్తుంటారు. అలా అందాన్ని చేతులారా పాడు చేసుకుంటారు. అలా కావొద్దంటే.. కొన్నిటిని పక్కన పెట్టేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

వ్యాక్స్‌తో జాగ్రత్త!: ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది 'వ్యాక్స్'ను ఆశ్రయిస్తారు. అయితే, సరైనదాన్ని ఎంచుకోవడంలో పొరపాటు పడుతుంటారు. మహిళల చర్మతత్వాన్ని బట్టి 'వ్యాక్స్'ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సున్నిత చర్మం ఉండేవారు.. కఠినమైన వ్యాక్స్‌ను వాడటం వల్ల ముఖ వర్చస్సు దెబ్బతింటుంది. ముఖంపై దద్దుర్లు రావడం, ఎర్రగా మారడం, ముడతలు పడటం లాంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ వేసుకునే ముందు.. ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవాలని చెబుతున్నారు.

నిమ్మ.. అలా వద్దు!: ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడటంలోనూ 'నిమ్మ పండు' ముందుంటుంది. అయితే, చాలామంది దీనిని నేరుగా ముఖంపైనే అప్లయి చేస్తుంటారు. ఇలా చేయడం చాలా ప్రమాదకరం.



నిమ్మకాయలో ఉండే అధిక ఆమ్లత్వం.. చర్మానికి హాని కలిగిస్తుంది. ముఖం ఎర్రబడటం, చికాకు, దురద లాంటి సమస్యలు తలెత్తుతాయి. అందులోనూ సున్నితమైన చర్మం, మొటిమలు ఎక్కువగా ఉన్నవాళ్లు.. నిమ్మకాయను నేరుగా వాడటం ఏమాత్రం మంచిది కాదు. దానికి బదులుగా తేనె, చక్కెర, నీటితో కలిపి నిమ్మకాయను చాలా తక్కువ మొత్తంలో వాడాలి. నిమ్మకు బదులుగా బంగాళాదుంప, టమాటా వంటివి ఎంచుకుంటే మరీ మంచిది. అది బాడీ కోసమే..: చర్మానికి తేమను అందించే 'బాడీ లోషన్'ను.. చాలా మంది ముఖానికి వాడుతుంటారు. దీనివల్ల ముఖం జిడ్డుగా మారుతుంది.

# అమెరికాకు 62 వేల కోట్ల నష్టం

## ఒడిదుడుకుల్లో ఆర్థికం

న్యూయార్క్ : ఏ ముహూర్తంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాడో తెలియదు గాని.. ఆ దేశానికి ఏది కూడా కలిసి రావడం లేదు. ఆంక్షలు.. సుంకాలు.. ప్రపంచ దేశాలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్నాడు ట్రంప్. ఒక రకంగా ప్రత్యక్ష నరకం అంటే ఏమిటో చూపిస్తున్నాడు. వాస్తవానికి ట్రంప్ విధిస్తున్న సుంకాలవల్ల ప్రపంచ దేశాల కంటే అమెరికాకే నష్టం ఎక్కువగా జరుగుతోంది. ఈ విషయాన్ని ట్రంప్ గుర్తించడం లేదు. ఏమాత్రం లెక్కలోకి తీసుకోవడం లేదు.ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు ప్రపంచ దేశాలను ఇబ్బంది పెడుతోంది. అమెరికాలోని విపక్ష పార్టీల నేతలు కూడా ట్రంప్ తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా అమెరికాలో కీలక బిల్లుల విషయంలో విపక్ష పార్టీ నిరసన వ్యక్తం చేసింది. బిల్లుల విషయంలో అధికార పార్టీ తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా స్వరం వినిపించింది. దీంతో అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం షట్ డౌన్ అనే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. గడిచిన 31 రోజులుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. దీనివల్ల అమెరికాలో ఏకంగా 62,000 కోట్ల సంపద ఆవిరి అయిపోయింది.పరిస్థితి ఇలాగే కొనసాగితే 11 బిలియన్ డాలర్ల సంపద ఆవిరి అయిపోతుందని కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ పేర్కొంది. ఈ షట్ డౌన్ చాప కింద నీరు లాగా విస్తరిస్తోందని ఆర్థిక రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనంగా మారిపోవడం వల్లే ఇదంతా జరుగుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇది ఊహించిన దానికంటే అతిపెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో



1981 నుంచి షట్ డౌన్ అనేది కొనసాగుతూ వస్తోంది. అమెరికా ప్రభుత్వం ఇప్పటివరకు 10 సార్లు మూతపడింది. అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత 2018 -19 కాలంలో దాదాపు 35 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. అమెరికా దేశ చరిత్రలోనే అతిపెద్ద సుదీర్ఘమైన మూసివేత అని అక్కడి నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం చట్టసభ సభ్యుల మధ్య ఏమాత్రం రాజ
కుదరడం లేదు. ఈ ప్రకారం తీసుకుంటే గత రికార్డును ఈసారి చోటు చేసుకున్న షట్ డౌన్ బద్దలు కొడుతున్న అనే అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. ఇప్పటికే అమెరికా జాబ్ మార్కెట్ చాలా బలహీనంగా ఉంది. షట్ డౌన్ ప్రభావం జాబ్ మార్కెట్ మీద తీవ్రతగా అనిపిస్తోంది. ఆర్థిక విధానాలు ఏమాత్రం బాగోలేదు. పైగా రాజకీయంగా కూడా ట్రంప్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కంపెనీలు పెట్టుబడి పెట్టే విషయంలో ఆలోచిస్తున్నాయి. మిగతా కంపెనీలు కృత్రిమ మేధ, ఆటోమేషన్ మీద ఆధారపడుతున్నాయి. ఇవన్నీ కూడా ఉద్యోగులకు నరకం చూపిస్తున్నాయి.

# దలాల్ స్ట్రీట్‌కు యూఎస్ టారిఫ్‌ల దడ



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగో రోజూ భారీ నష్టాలను చవి చూశాయి. భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారనే రిపోర్టులు దలాల్ స్ట్రీట్‌ను దారుణంగా పడిపోయేలా చేశాయి. మరోవైపు వెనిజులాపై యూఎస్ ఉగ్రదాడి మరిన్ని భౌగోళిక ఆందోళనలకు దారి తీయొచ్చనే మదుపర్ల అంచనాలు ముంచాయి. దీనికితోడు విదేశీ మదుపర్ల అమ్మకాలు మరింత ఒత్తిడిని పెంచాయి. ఈ పరిణామాల మధ్య ఇటీవల ఎప్పుడూ లేని విధంగా గురువారం భారత మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క పూటలో మదుపర్ల సంపద రూ.8 లక్షల కోట్లు పైగా హరించుకుపోయింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ ఉదయం 84,778 నష్టాల్లో ప్రారంభం కాగా.. ఏ దశలోనూ కోలుకోకపోగా రోజంతా అమ్మకాల ఒత్తిడిని చవి చూసింది. ఇంట్రాడేలో 84,110 కనిష్టానికి పడిపోయింది. తుదకు 780.18 పాయింట్లు లేదా 0.92 శాతం పతనమై 84,180.96కు దిగజారింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 263.9 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టంతో 25,876.85కు పరిమితమయ్యింది. 2025 డిసెంబర్ 8 తర్వాత మార్కెట్లు అత్యధికంగా పడిపోవడం ఇదే తొలిసారి. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ మొత్తంగా 1600 పాయింట్లు, నిఫ్టీ 470 పాయింట్ల చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 1.96 శాతం, స్మాల్ క్యాప్ 1.99 శాతం చొప్పున పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. లోహ సూచీ అత్యధికంగా 3 శాతం కోల్పోగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 2.8 శాతం, పీఎస్‌యూ బ్యాంకింగ్ 2 శాతం, ఐటీ 1.9 శాతం చొప్పున కుదేలా య్యాయి. ఒక్క సెషన్‌లోనే మదుపర్ల సంపద రూ.8.1 లక్షల కోట్లు తుడుచుకు పెట్టుకుపోవడంతో. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్ మినహా మిగిలిన

అన్ని స్టాక్స్ నేల చూపులు చూశాయి. హిందాల్కో ఇండస్ట్రీస్ 3.78 శాతం, జియో ఫైనాన్సియల్ 3.57 శాతం, ఓఎన్‌జీసీ 3.29 శాతం చొప్పున అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బీఎస్‌ఈలో 4,367 స్టాక్స్ ట్రేడింగ్ కాగా.. 1,039 సూచీలు రాణించగా.. 3,158 స్టాక్స్ పతనమయ్యాయి. మరో 170 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి. ప్రతికూలాంశాలు..రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై 500 శాతం వరకు అదనపు సుంకాలు విధించడానికి వీలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'శాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025' అనే బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇది భారత ఎగుమతిదారులు, ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. వెనిజులా అధ్యక్షుడు మదురోను అమెరికా దుర్మార్గంగా అరెస్ట్ చేయడం అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెంచింది. ఈ వ్యవహారంపై వెనిజులాకు రష్యా, చైనా సహా పలు లాటిన్ అమెరికా దేశాలు మద్దతును ఇవ్వడంతో పరిస్థితులు మరింత తీవ్రతరం కావొచ్చనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో పెరిగా యి. దేశీయంగా దిగ్గజ సూచీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ఈ వారంలో 4 శాతం వరకు నష్టపోయా యి. ఇండెక్స్‌లో వీటి వాటా ఎక్కువ కావడంతో, ఈ షేర్ల పతనం మొత్తం మార్కెట్‌లను ఒత్తిడికి గురి చేశాయి.

# అలియాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

## - మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి



**మేడ్చల్, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ)** :అలియాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటీ 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తలారి మౌనిక బాబు గెలుపును కాంక్షిస్తూ మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించలేక పోయారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం, పేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం, ఆరోగ్య భద్రత, పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో అపూర్వ స్పందన పొందుతున్నాయని అన్నారు. ఇంత కాలం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల సమస్యలను గాలికి వదిలేశాయని, ఇప్పుడు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకొస్తున్నాయని మండిపడ్డారు. అలాంటి రాజకీయాలకు ప్రజలు ఈసారి బుద్ధి చెప్పబోతున్నారని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో పారదర్శక పాలన, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. 14వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తలారి మౌనిక బాబు ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడని ప్రశంసించారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత, పేదలకు న్యాయం చేసే నాయకుడిగా ఆయన గెలుపు మున్సిపాలిటీకి అవసరమని చెప్పారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వానికి బలం చేకూర్చాలని



ఆమె కోరారు. అలియాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఇవ్వాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు, వార్డు నాయకులు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్ ఎన్ కె. దుర్గా, జ్యోతి, జిల్లా కార్యదర్శి జి. శోభారాణి, సంయుక్త కార్యదర్శి సరస్వతి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, గుండ్ల పోచంపల్లి ఉపాధ్యక్షురాలు శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలితాలు ప్రతి ఇంటికి చేరాలంటే బిఆర్ఎస్ కు అవకాశం ఇవ్వాలి

**- చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం**
**- చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్ చింతల వెంకటేశ్వర్ రెడ్డి**




**చౌటుప్పల్, ఫిబ్రవరి 06, (తెలంగాణ దిశ)** :చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్ చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తొట్ల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి ఫలితాలు ప్రతి ఇంటికి చేరాలంటే బిఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ముఖ్యంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్య వ్యవస్థలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు నిరాశ చెందుతున్నారని విమర్శించారు. రైతులు, కార్మికులు, మహిళలు, యువత అందరికీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధి చేకూర్చాయని గుర్తు చేశారు. మున్సిపల్ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీకి అనుభవం, స్పష్టమైన దృష్టి ఉందని, చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే శక్తి బిఆర్ఎస్ పార్టీకే ఉందని చింతల వెంకటేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల మద్దతుతో ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, మహిళా విభాగం నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటా ప్రచారాన్ని విజయవంతం చేశారు.



# ఇన్‌స్టాగ్రామ్ వాడేవారికి అలర్ట్..అమలులోకి కొత్త రూల్!

***ఇన్‌స్టాగ్రామ్ వాడే వాళ్లకు బిగ్ అలర్ట్.***

తాజాగా కొత్త రూల్స్ తీసుకువచ్చింది ఇన్‌స్టాగ్రామ్. హ్యాష్ టాగ్ ల వినియోగంపై కొత్తగా పరిమితి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై రీల్స్, లేదా పోస్టు పెట్టేటప్పుడు పరిమితికి మించి హ్యాష్ ట్యాగ్స్ వినియోగించకూడదని సూచనలు చేసింది ఇన్‌స్టాగ్రామ్. పోస్ట్ లేదా రీల్ అప్లోడ్ చేసినప్పుడు గరిష్టంగా కేవలం 5 హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడించింది. జనరల్ హ్యాష్ ట్యాగ్స్ కాకుండా టార్గెటెడ్ హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వాడితే మంచి ప్రయోజనం ఉంటుందని కూడా వెల్లడించింది.

అనవసర హ్యాష్ ట్యాగ్స్ వాడకుండా ఆ కంటెంట్ కు సంబంధించిన వాటిని మాత్రమే వాడాలని పేర్కొంది. 2011లో హ్యాష్ ట్యాగ్స్ ప్రవేశపెట్టింది ఇన్‌స్టాగ్రామ్. అప్పటి నుంచి ఎడాపెడా హ్యాష్ ట్యాగ్స్ వాడేస్తున్నారు కంటెంట్ క్రియేటర్లు. ఒక పోస్టుకు 30 హ్యాష్ ట్యాగ్స్ కూడా జోడించే అవకాశం కల్పించింది. అయితే ఇప్పుడు దానిపై పరిమితి విధిస్తూ కేవలం 5 మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది ఇన్‌స్టాగ్రామ్.

హ్యాష్ టాగ్ ల వినియోగంపై కొత్తగా పరిమితి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై రీల్స్, లేదా పోస్టు పెట్టేటప్పుడు పరిమితికి మించి హ్యాష్ ట్యాగ్స్ వినియోగించకూడదని సూచనలు చేసింది ఇన్‌స్టాగ్రామ్. పోస్ట్ లేదా రీల్ అప్లోడ్ చేసినప్పుడు గరిష్టంగా కేవలం 5 హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడించింది. జనరల్ హ్యాష్ ట్యాగ్స్ కాకుండా టార్గెటెడ్ హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వాడితే మంచి ప్రయోజనం ఉంటుందని కూడా వెల్లడించింది.




# సిక్స్టీ సెవన్ ఇయర్ గురించి తెలుసా..?

67 (సిక్స్-సెవెన్) 2025 సంవత్సరపు 'వర్డ్ ఆఫ్ ది ఇయర్' గా ఎందుకు ఎంపికైంది? ఎందుకో తెలుసా..? అనుకోని విధంగా, డిక్షనరీ.కామ్ '67' (అవును, కేవలం ఒక సంఖ్య)ను 2025 సంవత్సరపు పదంగా ప్రకటించింది. ఈ విచిత్రమైన ఎంపిక కేవలం ఒక అంకె కంటే ఎక్కువే. ఇది జెన్ జి ఇంటర్నెట్ సంస్కృతికి ఒక చిహ్నం, మీమ్-ఆధారిత స్లాంగ్‌కు అసంబద్ధమైన హాస్యం డిజిటల్ వ్యక్తీకరణలో ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో తెలిపే భాషా సంకేతం. ఎలా పలుకుతారు..? ఈ పదాన్ని "సిక్స్-సెవెన్" అని పలుకుతారు ? ఎప్పుడూ "సిక్స్టీ-సెవెన్" అని కాదు ? మరియు దీనికి ఒకే ఒక స్పష్టమైన అర్థం లేదు. అయినప్పటికీ, సోషల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు గేమింగ్ ప్రపంచంలో దీని వైరల్ వ్యాప్తి కారణంగా, ఇది ఒక భావోద్వేగానికి, ఒక ××'వైబ్'××కు లేదా ఒక పంచ్‌లైన్‌కు సంక్షిప్త రూపంగా మారింది. '67' ఎందుకు ఎంపికైంది? మూలాలు మరియు పాప్ కల్చర్ సంబంధాలు:. స్క్రిల్లా యొక్క 2024 ట్రాక్ "డూట్ డూట్ (6 7)" తో దీనికి సంబంధం ఉండవచ్చు. ఎన్‌బీఏ స్టార్ లామెలో బాల్ 6 అడుగుల 7 అంగుళాల పొడవు ఉండటం దీనికి మరొక కారణంగా భావిస్తున్నారు. యువతకు సంబంధించిన బాస్కెట్‌బాల్ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, "ది 67 కిడ్" అని పిలువబడే ఒక వైరల్ వ్యక్తి దీనిని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. యువతల వినియోగం. యువకులు మరియు పిల్లలు సాధారణ సంభాషణలలో '67' ను జోడించడం ప్రారంభించారు. ఈ ఏడాది వర్డ్ ఆఫ్ ది ఇయర్.. 67. ఆశ్చర్యపోతున్నారా.. అవును ఈ నంబరే ఈ 2025 వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. అయితే టీనేజర్లు ఎక్కువగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారట. టీచర్లు కూడా టీనేజీ యువత దీన్ని వాడకుండా ఉండాలంటే ఏం చేయాలని అని టిప్స్ అడుగుతుండటం గమనార్హం. అయితే ఈ పదంపై పెద్దలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్థం లేని పదాలు ఉపయోగిస్తూ భాషను నాశనం చేస్తున్నారని అంటున్నారు. అయితే అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాట నుంచి ఈ పదం పుట్టిందని చెబుతున్నా.. దీనికి సరైన అర్థం మాత్రం చెప్పలేకపోతున్నారు. ప్రతి సంవత్సరం డిక్షనరీ.కామ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో ఈసారి ఒక సంఖ్యకి చోటు దక్కింది. అదే "67". అవును, మీరు సరిగ్గానే చదివారు. ఒక సంఖ్యే ఈసారి వర్డ్ ఆఫ్ ది ఇయర్ పదంగా ఎంపికైంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ముఖ్యంగా టిక్ టాక్, మీమ్స్ లో "67" అనే పదం 2024 చివరి నాటికి ఒక స్లాంగ్‌గా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. జెన్ ఆల్ఫా అనే కొత్త తరానికి ఇది ఓ మంత్రంలా మారింది. ముఖ్యంగా పాఠశాలల్లో, చాట్‌లలో, వీడియోల్లో ఎక్కడ చూసినా "67" అనేది వినిపించేది. ఈ స్లాంగ్ మొదటగా స్క్రిల్లా అనే సంగీత కళాకారుడు రూపొందించిన అనే పాట నుంచి పుట్టుకొచ్చిందని చెబుతున్నారు. ఆ పాట తర్వాత బాస్కెట్‌బాల్ మీమ్స్, ది 67 కిడ్ పేరుతో వైరల్ అయిన పిల్లవాడు వంటి అనేక సన్నివేశాలు ఈ పదాన్ని గ్లోబల్ ట్రెండ్‌గా మార్చాయి. మిలీనియల్స్, జనరేషన్ జడ్ యువత.. టీనేజీలో ఉన్న సమయంలో.. కామిక్స్ బుక్స్, కొన్ని కార్టూన్ షోల ట్రెండ్ నడిచేది. కానీ జనరేషన్ ఆల్ఫాకి వచ్చేసరికి పూర్తిగా మారిపోయింది. అసలు ట్రెండ్ ఎందుకు నడుస్తుందో.. దానర్థం ఏంటో కూడా చాలా మందికి తెలియట్లేదు. తాజాగా టీనేజర్లు ఎక్కువగా ఏ పదం వాడుతున్నారో తెలిసిపోయింది. ఈ మేరకు ప్రముఖ ఆన్‌లైన్ డిక్షనరీ వెబ్‌సైట్ 'డిక్షనరీ.కామ్'.. 67 నంబర్‌ను 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటించింది. ఈ నంబర్ టీనేజీ యువకులకు.. టీనేజ్‌లోకి అడుగుపెట్టబోతున్న నోళ్లలో తెగనానుతోందట. అయితే దీనిపై మాత్రం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. 30 ఏళ్లు పైబడిన జనరేషన్ వై, జెన్‌జీ.. అసలు దీని అర్థం ఏమిటని ఆశ్చర్యపోతున్నారు. 67 నంబర్‌ను డిక్షనరీలో చేర్చడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలం పిల్లలు ఇంటర్నెట్‌లో వేసే జోకులు.. ఇంగ్లీష్ భాషనే నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఇక్కడ ఇంకో ట్విస్ట్, 67ను.. కలిపి చదవకూడదట. 'సిక్స్‌సెవెన్' అని చదవాలట. వింతగా అనిపిస్తోంది కదూ! జెనరేషన్ ఆల్ఫా అంటే 2010 నుంచి 2025 మధ్య జన్మించినవారు. ఈ జెన్ ఆల్ఫా.. 67 పదాన్ని ఎందుకు విపరీతంగా వాడుతున్నారో అర్థంకాక పెద్దలు తలపట్టుకుంటున్నారు. ఎందుకిలా చేస్తున్నారో క్లారిటీ లేదు. అయితే కొందరు మాత్రం దీనికి ఏ అర్థం లేదని.. ఏదో ఊరికే అలా వాడేపదం అని అంటున్నారు. కాగా, దీనిని నిర్వచించడం కష్టమని అని చెప్పిన డిక్షనరీ.కామ్.. ఇది రెండు చేతులతో చేసే సంజ్ఞ అని తెలిపింది. అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాడిన డ్రిల్ సాంగ్ డూట్ డూట్ నుంచి ఆనీనీబి నుంచి ఈ పదం పుట్టినట్లు చెప్పింది. స్క్రిల్లా పాడిన డ్రిల్ పాటలో 67 నంబర్.. హుక్ వర్డ్‌గా వినిపిస్తుంది. బహుశా అప్పటి నుంచే ఈ నంబర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రణాళికతో చదివితే మేలైన ఫలితాలు!



బాగా చదవాలంటే చేతిలో పుస్తకం మాత్రమే ఉంటే సరిపోదు. చదవాలనే ఆసక్తి, కోరిక, కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన అవసరం. అలాగే పరీక్షలో పాసవ్వడమే ధ్యేయంగా చదవొద్దు. ఇష్టంగా, బాధ్యతతో చదవాలి. అప్పుడు అనుకున్న పరీక్షా ఫలితాలు వస్తాయి. అనుకున్న కొలువును సాధించొచ్చు. పరీక్షల్లో అందరికీ మార్కులు ఒకేలా రావు. కొందరికి ఎక్కువ. మరికొందరికి తక్కువగా వస్తుంటాయి. ఇంకొదరు ఆశించిన మార్కులను సొంతం చేసుకుంటారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి సరైన వ్యూహాలు, పద్ధతులు పాటించడం ముఖ్యం. చేతిరాత అందంగా ఉండటం, సమాధానాలు స్పష్టంగా రాయడం, ప్రాక్టీస్ పాత ప్రశ్నలు రాయడం వంటి చిట్కాలు ఉపయోగపడతాయి. వచ్చే ఏడాది ప్రారంభం నుంచి వివిధ పరీక్షలు రాబోతున్నాయి. పదో తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర పోటీపరీక్షలు, ఇంజనీరింగ్, మెడిసిన్ ఇలా అనేక రకాల పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు రాయడం అనేది ప్రతి విద్యార్థికి ఒక గొప్ప సవాలు. కొంతమంది విద్యార్థులు సమర్థవంతంగా అద్భుతమైన మార్కులను సాధించగలుగుతారు. మరికొంత మంది మాత్రం మంచి మార్కులు అందుకోలేరు. సరైన వ్యూహాలు, పద్ధతులు పాటించడం ద్వారా, ప్రతి విద్యార్థి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించొచ్చు.

ఇష్టంగా చదవాలి : బలవంతంగా చదివితే ఏదీ అర్థం కాదనేది గుర్తించుకోవాలి. చదవడాన్ని విసుగు తెప్పించే వ్యాపకండా భావించొద్దు. కొత్త విషయాలను నేర్చుకోవటానికి దక్కిన అవకాశంగా భావించారు. చదవడం కోసం ఎంత సమయాన్ని కేటాయించగలిగితే అంత మంచిది. అప్పుడు సమయం వృథా కాదు. ఏకాగ్రతను దెబ్బతీసే వాటికి దూరంగా ఉండాలి. విద్యార్థిగా ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకోవడమే కావాలి. అదే లక్ష్యంతో ముందుకెళ్తే మనపై మనకు నమ్మకం పెరుగుతుంది.

చేతిరాతను సరిచూసుకోవాలి :

ప్రిపేరయ్యే ఏ పరీక్షలోనైనా సమాధానాలు రాయడానికి కష్టపడి చదివినంత మాత్రానే మంచి మార్కులు రావు. పరీక్షలు రాసేటప్పుడు, చేతిరాత చాలా ముఖ్యమైంది. ఎందుకంటే, సమాధాన పత్రాన్ని దిద్దే అధికారులు చేతిరాతను స్పష్టంగా చదివి అర్థం చేసుకోవాలి. చేతిరాత అందంగా లేకపోతే, ఎంత చదివినా మార్కులు రావు. అందువల్ల మంచి చేతిరాతతో పరీక్షలు రాయడం చాలా ముఖ్యం. పరీక్ష రాసే ముందు చదివినవి గుర్తు పెట్టుకోవడానికి, అక్షర దోషాలు సరిచేయడానికి ఒకసారి రాసి చూసుకోవడం చాలా ఉపయోగ కరం. ఇది చదివిన విషయాలను గుర్తు చేస్తుంది. మీరు సమాధాన పత్రంలో ఎన్ని పదాలు రాస్తున్నారో తెలుసుకోవచ్చు. ఈ విధంగా సమయం ఎలా కేటాయించాలో తెలుసుకో గలుగుతారు.

ముఖ్యంగా పదోతరగతి, ఇంటర్ విద్యార్థులు వారు రాసే సమాధానాల్లో ప్రతి వరుసలో సుమారు 6 నుంచి 7 పదాలు ఉండేలా చూసుకోవాలి. పదాల మధ్య సరైన గ్యాప్ ఇవ్వడం అవసరం. పదాలు కలిసిపోకుండా, కొన్ని స్పేస్ ఇచ్చి రాస్తే మరీ మంచిది. ఇది కరెక్షన్ చేసే వారికి స్పష్టంగా చదవడానికి సహాయపడుతుంది. రాయడంలో ఉపయోగించే పెన్ను కూడా చాలా ముఖ్యం. ఒక మంచి పెన్నుతో రాయడం వల్ల చేతిరాత మృధువుగా, స్పష్టంగా కనిపిస్తుంది.

ప్రాక్టీస్ కూడా కీలకమే : ప్రిపరేషన్‌లో చేతిరాత మెరుగుపర్చుకోవాలంటే ప్రతి రోజూ ప్రాక్టీస్ ముఖ్యం. ప్రత్యేకంగా ముఖ్యమైన పదాలు, వాక్యాలు, అక్షరాలు రాయడం ద్వారా, సాధించాల్సిన స్థాయి చేతిరాతను సాధించొచ్చు. పరీక్ష రాయటానికి సిద్ధపడే ముందు, పాత పరీక్షల ప్రశ్నలను, సూచనలను రాసి ప్రాక్టీస్ చేయాలి. ఇది రాయడంలో వేగాన్ని పెంచుతుంది,

చేతిరాతను మరింత మెరుగుపరుస్తుంది. పరీక్ష సమాధానాలను స్పష్టంగా, సూటిగా రాయాలి. చేతిరాత రకరకాలు గా మారకుండా ఒక విధంగా ఉండేలా చూసుకోవాలి.

ప్రణాళికతో చదవాలి : ఎక్కువ మార్కులు సాధించాలంటే స్మార్ట్ వర్క్ పక్కా ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన చదువు అవసరం. సిలబస్‌ను అర్థం చేసుకోవడం, పాత ప్రశ్నపత్రాలు ప్రాక్టీస్ చేయడం, ముఖ్యమైన పాయింట్స్ నోట్స్ రాసుకోవడం, సమయపాలన పాటిస్తూ అన్ని సబ్జెక్టులపై దృష్టి పెట్టడం, చేతిరాతను మెరుగుపరుచుకోవడం వంటివి చేస్తే తప్పకుండా మంచి మార్కులు వస్తాయి.

టైమ్‌టేబుల్ : సిలబస్ పూర్తి చేయడానికి, రివిజన్ చేయడానికి ఒక టైమ్‌టేబుల్ వేసుకోవాలి బట్టీ పట్టడం కాకుండా, కాన్సెప్ట్‌లను అర్థం చేసుకోవాలి. మెదడుకు పని చెప్పేలా చదవాలి. ఇదే స్మార్ట్‌వర్క్. అధ్యయన పద్ధతుల్లో భాగంగా ముఖ్యమైన టాపిక్స్, ఫార్ములాస్, నిర్వచనాలను నోట్ చేసుకోవాలి. పాత ప్రశ్నపత్రాలు: గత ప్రశ్నపత్రాలను సాధన చేయడం వల్ల ప్రశ్నల సరళి అర్థమై, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అన్ని సబ్జెక్టులకు సమయం కేటాయించి, ముఖ్యంగా కష్టమైన వాటికి ఎక్కువ శ్రద్ధ పెట్టండి. పరీక్ష సమయంలో స్పష్టంగా, చదవడానికి వీలుగా రాయం డి. పదాల మధ్య సరైన గ్యాప్, తేలికైన పెన్ను వాడండి. సమయపాలన: అనవసరమైన విషయాలు రాయకుండా, అడిగిన ప్రశ్నకు సూటిగా సమా ధానం రాయండి. ఇది సమయాన్ని ఆదా చేస్తుంది.

ఏ పరీక్ష అయినా రాసిన తర్వాత సమాధానాలను ఒకసారి పరిశీలించుకోండి. ఆత్మవిశ్వాసం : 'నేను చేయలేను' అనే భావనను వదిలేసి, నమ్మకంతో ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలి. చదివేటప్పుడు ఏకాగ్రతతో, శ్రద్ధగా వినడం ముఖ్యం. సందేహాలను అప్పటికప్పుడు నివృత్తి చేసుకోండి.

## రైల్వే రిజర్వేషన్ సమయాల్లో మార్పులు




న్యూఢిల్లీ : భారతీయ రైల్వే టికెట్ బుకింగ్ వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. ఐఆర్‌సిటిసి ఖాతా ఆధార్ అనుసంధానమైన ప్రయాణికుల కోసం రిజర్వేషన్ సమయాలను పొడిగిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనలు నుండి అమలులోకి రానున్నాయి. టికెట్ బుకింగ్ వ్యవస్థలో దళారుల ఆగడాలను అరికట్ట డానికి , అసలైన ప్రయాణికులకు మాత్రమే బెర్తులు దక్కేలా చేయడా నికి ఈ నిర్ణయం తీసుకున్నామని రైల్వే అధికారులు తెలిపారు.. గతంలో జనరల్ రిజర్వేషన్ ప్రారంభమైన మొదటి 15 నిమిషాలు మాత్రమే ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరిగా ఉండేది. ఆ తర్వాత దీనిని ఉదయం 8 నుండి 10 గంటల వరకు పొడిగించారు. ఇప్పుడు ఈ సమయాన్ని మరింత పెంచుతూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆధార్‌తో లింక్ అయిన వినియోగదారులు మాత్రమే ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోగలిగే సమయాలను దశలవారీగా మార్చామని ఐఆర్‌సిటిసి తెలిపింది. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ (ఎఆర్‌పి) ప్రారంభమయ్యే రోజున, సాధారణ రిజర్వేషన్ల కోసం ఆధార్ ఆధారిత బుకింగ్‌ను అర్ధరాత్రి 12 గంటల వరకు పొడిగించారు.. దీంతో సామాన్య ప్రయాణికులకు టికెట్లు దొరుకుతాయని అధికారులు తెలిపారు. గత వారం అన్ని జోన్ల ప్రిన్సిపల్ చీఫ్ కమర్షి యల్ మేనేజర్లకు పంపిన లేఖలో ఈ మార్పులను స్పష్టం చేశారు. అయితే ప్రయాణికులు తమ ఐఆర్‌సిటిసి ఖాతాను ఆధార్‌తో అనుసం ధానం చేసుకోవడం ద్వారా మాత్రమే ఈ సదుపాయాన్ని పొందవచ్చు అని రైల్వే అధికారులు మరోసారి స్పష్టం చేశారు.

## రేబిస్‌తో గేదె మృతి..

### భయంతో 200 మంది గ్రామస్తులకు వ్యాక్సిన్లు




ఉత్తరప్రదేశ్ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బుదౌన్ జిల్లాలో రేబిస్ వ్యాధి కలకలం సృష్టించింది. పిప్రౌలి గ్రామంలో రేబిస్ వ్యాధితో ఓ గేదె మృతిచెందడం భయాందోళనలకు గురిచేసింది. దీంతో ముందు జాగ్రత్తగా ఆ గ్రామంలోని 200 మందికి యాంటీ రేబిస్ టీకాలు వేశారు. పిప్రౌలి గ్రామంలో డిసెంబర్ 23వ తేదీన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులకు భోజనంలో రైతా వడ్డించారు. అయితే ఆ రైతా తయారీకి వాడిన పాలు మొత్తం అదే గ్రామానికి చెందిన ఓ గేదెవి. ఆ గేదెను కొద్దిరోజుల ముందు ఓ కుక్క కరిచింది. ఈ క్రమంలోనే డిసెంబర్ 26వ తేదీన ఆ గేదె అకస్మాత్తుగా మరణించింది. అయితే గేదె మరణించడానికి ముందు దానిలో రేబిస్ లక్షణాలు కనిపించడంతో గ్రామస్తుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన ఆ గేదె పాలతో తయారుచేసిన రైతా తిన్న వారికి కూడా రేబిస్ సంక్రమించే ప్రమాదం ఉందని భావించి, వారందరికీ యాంటీ రేబిస్ టీకాలు వేశారు. ప్రస్తుతం గ్రామస్తులు ఎవరికీ రేబిస్ లక్షణాలు లేవని.. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే యాంటీ రేబిస్ టీకాలు వేసినట్లు వైద్యులు తెలిపారు.

# యానాం రీజెన్సీ కార్మికుల వీరోచిత పోరాటం

### – జనవరి నాటికి 13 ఏళ్లు



**కాకినాడ,తెలంగాణ దిశ:** తీవ్రమైననిర్బంధాన్ని, అణచివేతను ప్రతిఘటిస్తూ, కార్మికులు కలసికట్టుగా సాగించిన వీరోచిత పోరాటం– యానాంరీజెన్సీ సిరామి క్స్ కార్మికుల పోరాటం. పరిశ్రమలో 2012 జరిగిన ఘటనకు 2026 జనవరితో 13 ఏళ్లు అవుతున్నాయి. నాటి ఘటన కార్మికుల కళ్ల ముందు ఇంకా కదలా డుతూనే ఉంది. యాజమాన్యం నిరంకుశ ధోరణి కారణంగా పోలీసు కస్టడీలో మృతి చెందిన మచ్చా మురళీమోహన్ కుటుంబంతో పాటు పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వాల నుంచి ఎటువంటి సాయమూ అందలేదు. నాటి నుంచి నేటివరకూ సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు న్యాయం కోసం పోరాడుతూనే ఉన్నారు. యూనియన్ ఏర్పాటును వ్యతిరేకించిన యాజమాన్యం: 1984లో యానాంలో స్థాపించిన రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీలో సుమారు మూడు వేల మందికి పైగా కార్మికులు పని చేసేవారు. ఫ్యాక్టరీ లాభాలను ఆర్జిస్తున్నా కార్మికులకు కనీస వేతనం, చట్టాల అమలు వంటివి లేవు. ప్రశ్నించే వారిపై యాజమాన్యం కక్ష సాధింపులకు దిగేది. దీంతో, కార్మికులు 2011లో రీజెన్సీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. మచ్చా మురళీమోహన్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఇది గిట్టని యాజమాన్యం మురళీమోహన్‌తో సహా సుమారు 50 మందిని విధుల నుంచి తొలగించింది. తప్పనిసరి పరిస్థితుల్లో 2012 జనవరి రెండు నుంచి కార్మికులు సమ్మెకు దిగారు. అయినా, యాజమాన్యం తన అణచివేత చర్యలను ముమ్మరం చేసిందే తప్ప.. పరిస్థితిని చక్కదిద్దే పని చేయలేదు. పుండు మీద కారం చల్లినట్టు జనవరి 27న యాజమాన్యం పోటీ కార్మికులను పనిలోకి దింపింది. అడ్డుకున్న కార్మికులపై తీవ్రమైన లాఠీఛార్జి చేయించింది. ఈ క్రమంలోనే కార్మిక నాయకుడు మచ్చా మురళీమోహన్ లాకప్ డెత్‌కు గురయ్యారు. ఇది కార్మికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలకు దారి తీసింది. యూనియన్ ఏర్పాటును అడ్డుకోవటంతో పాటు సంఘ నాయకుడిని పొట్టన పెట్టుకోవటంతో ప్రవాహంలా కదలి ఫ్యాక్టరీని చుట్టుముట్టారు. పోలీసులు పెద్దసంఖ్యలో మోహరించి, కార్మికులపై విరుచుకుపడ్డారు. కాల్పులకు తెగించారు. పోలీసు కాల్పుల్లో తొమ్మిది మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. **కార్మికులపై తప్పుడు కేసులు:** ఈ సంఘటనలో పలువురు కార్మికులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించారు. 55 మందిని అక్రమంగా అరెస్టు చేసి సబ్ జైలుకు తరలించారు. రెండు నెలల పాటు శిక్షను అనుభవించిన కార్మికులు కండిషన్ బెయిల్‌పై విడుదలయ్యారు. కార్మికులు రోజూ కాకినాడ, పాండిచ్చేరిలోని స్టేషన్లలో సంతకాలు చేయాల్సి వచ్చింది. ఆ కాలంలో సిఐటియు కార్మికులకు ఆశ్రయం కల్పించింది. కోర్టు ఖర్చులను సైతం భరించింది. 225 మంది కార్మికులపై ఇంకా కేసులు నడుస్తున్నాయి. చట్టాలను, కార్మిక హక్కులను గౌరవించని యాజమాన్యాలు ఎంతటి దౌర్జన్యానికైనా తెగిస్తాయనటానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ. అణచివేత చర్యలతో కార్మిక పోరాటాలను అడ్డుకోలేరని చెప్పటానికి యానాం రీజెన్సీ కార్మికుల వీరోచిత పోరాటం తిరుగులేని నిదర్శనం.

## బాధ్యతలు స్వీకరించిన ఇన్చార్జి ఎల్ ఐ



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** కమాన్ పూర్ మండలం రొంపికుంట సబ్ స్టేషన్ ఎన్ పి డి సి ఎల్ ఇన్చార్జి లైన్ ఇన్స్పెక్టర్ గా కాసుల రవి బాధ్యతలు స్వీకరించారు. రొంపి కుంట లైన్ ఇనస్పెక్టర్ గా పని చేసిన కృష్ణ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందుతూ కమాన్ పూర్ సబ్టేషన్ కు బదిలీ అయ్యారు.

ఆయన స్థానంలో ముత్తారం లైన్మెన్ గా పనిచేస్తున్న కాసుల రవి కి పదోన్నతి కల్పిస్తూ మంథనిఏడి ప్రభాకర్ రొంపి కుంట ఇన్చార్జి లైన్ స్పెక్టర్ గా బదిలీ చేశారు. దీంతో ఆయన ఏఈ అశోక్ కుమార్కు ఉత్తర్వులను అందజేసి బాధ్యతలను స్వీకరించారు. బదిలీపై వచ్చిన రవికి ఎల్ ఐ సత్యనారాయణ రావు, ఎల్ ఎం లో కలవేన ఓదెలు గురుముట్ల శ్రీధర్ ఎఎల్ఎం పాడియా ధర్మ సింగ్ అన్యాన్ తిరుపతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులా

**-ప్రజా ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయి**

**-మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షులు కనవేన శ్రీనివాస్**



**మంథని,తెలంగాణ దిశ:** గతంలో తాము చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరితే అక్రమ అరెస్టలకు పాల్పడటం విడ్డూరంగా ఉందని మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షులు కనవేన శ్రీనివాస్ విమర్శించారు. పెండింగ్ బిల్లుల కోసం చేపట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమ నేపథ్యంలో మంథని పోలీసులు పలువురు సర్పంచ్‌లను ముందస్తు అరెస్ట్ చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్బంగా కనవేన శ్రీనివాస్ మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకుండా ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శి ంచారు. తమకు రావాల్సిన బిల్లుల కోసం ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, చివరకు ఛలో అసెంబ్లీ ముట్టడికి శ్రీకారం చుడితే అక్రమంగా అరెస్టలకు పాల్పడతోందని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమంపై నిర్లక్ష్యం చేస్తున్న ప్రజాప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని ఆయన అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో గాజులపల్లి సర్పంచ్ కరెంగుల సుధాకర్. మల్లేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ రవి ఉన్నారు.

# ఖని లో అట్టహాసంగా రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ టోర్నీ

**అండర్ 17 కరాటే క్రీడాకారుల సెలక్షన్స్**

**కరాటే టోర్నీలో ప్రతిభ చూపి 13 బంగారు పతకాలు**

**సాధించిన ఉమ్మడి కరీంనగర్ కరాటే విద్యార్థులు**

**13 మంది బాల,బాలికలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక...**




**గోదావరిఖని,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే క్రీడా పోటీల్లో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జిఎఫ్ )రాష్ట్ర స్థాయి పోటీలు గోదావరిఖని పట్టణంలో ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. సింగరేణి ఆర్ సి ఓ ఏ క్లబ్ వేదికగా ఎస్జిఎఫ్ అండర్– 17 బాల బాలికల కరాటే పోటీలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ ను పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ డి. ఈ. ఓ హనుమంతరావు ప్రారంభించారు. స్టేట్ టోర్నీ కి అబజ్వర్ గా డాక్టర్ దాసరి మల్లేష్ వ్యవరించారు. సెలక్షన్ వ్యాయామ ఉపాధ్యాయ జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ ముఖ్య అతిథిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరాటే క్రీడాకారులను ఉద్దేశించి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ డి ఈ ఓ హనుమంతరావు మాట్లాడుతూ...విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఎస్జీఎఫ్ పేరిట క్రీడా పోటీలకు సంబంధించి సెలక్షన్స్ నిర్వహిస్తుందని చెప్పారు. చదువుతోపాటు ప్రతి విద్యార్థి శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. కరాటే క్రీడాకారులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో నిర్వహించే పోటీల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం జరిగిన జాతీయస్థాయి ఎస్జీఎఫ్ పోటీల్లో జిల్లాకు పథకాలు వచ్చిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాస్థాయి సెలక్షన్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ తగర శంకర్, సిటోరియో కరాటే అసోసియేషన్ స్టేట్ చీఫ్ కరాటే శ్రీనివాస్, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి వడ్డేపల్లి సురేష్ పర్యవేక్షణ చేశారు. ఈ సెలక్షన్, టోర్నమెంట్ కు పసునూటి శంకర్ మంధని నాగరాజు పసూనూటి చందు, శ్రావణ్ కుమార్, సుంకే రాజు ,బండి పరమేష్, పవన్, బోయపోతు రాము అన్వేష్ రెఫరల్గా వ్యవహరించారు. కరీంనగర్ అదిలాబాద్ నిజమాబాద్ మెదక్ రంగారెడ్డి హైదరాబాదు మహబుబ్ నగర్ నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల నుండి 240 మంది విద్యార్థులు ఈ సెలెక్షన్ పోటీ పడగా 24 మంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్ నగర్ ఉమ్మడి జిల్లా నుండి సృష్టి టుమానే, శ్రీవార్ష, శ్రీవల్లి పి.శ్రీజ, బి.సహస్ర పి.సహస్ర శ్రీరాజ్ విఘ్నేష్ టి జయసాయిచరణ్ అకాష్ డి.శివ హర్షవర్ధన్ డి.దేవాన్ష్ బంగారు పతకాలు సాధించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా కొచ్ మేనేజర్ గా ముక్తి శ్రీ,సునేహ సుల్తానా వ్యవరించారు. గెలుపొందిన కరాటే విద్యార్థులు రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాక్కాన్ సింగ్ సేవ సమతి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్ అభినందించారు. ఈ పోటీల్లో రాష్ట్ర పేట ఉపాధ్యక్షుడు కొమురోజు శ్రీనివాస్ , రాష్ట్ర పేట ఉపాధ్యక్షురాలు శోభ, జావిద్, విజయ్ ,ఖాజాభీ రమేష్, కనకేష్, పెద్దపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆస్తమా ఉన్నవారు ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి



## ఎంతో ఉపశమనం పొందవచ్చు..

ఎక్కువగా వేధించే అనారోగ్య సమస్యల్లో ఆస్తమా కూడా ఒకటి. ఆస్తమాతో బాధపడే వారిలో ఊపిరితిత్తుల వాయు మార్గాలు మూసుకుపోయి శ్వాస తీసుకోవడం మరింత ఇబ్బందిగా ఉంటుంది. చలికాలంలో ఈ సమస్యతో చాలా మంది బాధపడుతూ ఉంటారు. పిల్లలల్లో ఈ సమస్యను మరీ ఎక్కువగా చూడవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం దాదాపు 235 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. పర్యావరణ కాలుష్యం, ఊబకాయం, ఒత్తిడి, కల్తీ ఆహారాన్ని తీసుకోవడం, అలర్జీ, జన్యుపరమైన కారణాల వల్ల ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది. ఆస్తమాతో బాధపడే వారు తప్పకుండా వైద్యుల సహాయాన్ని తీసుకోవాల్సిందే. మందులను వాడడంతో పాటు మనం తీసుకునే ఆహార విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. ఆస్తమాను, దాని లక్షణాలను, తీవ్రతను తగ్గించే ఆహారాన్ని తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఆస్తమాతో బాధపడే వారు పలు రకాలఆహారాలను రోజూతీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

వెల్లుల్లి, ఉల్లిపాయలు..: వెల్లుల్లి, ఉల్లిపాయలల్లో యాంటీ బయాటిక్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు బలంగా తయారవుతాయి. ఊపిరితిత్తులల్లో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ సాఫీగా సాగుతుంది. ఉల్లిపాయల్లో శక్తివంతమైన క్వెర్సెటిన్ అనే శోథ నిరోధక సమ్మేళనం ఉంటుంది. ఇది అలర్జీల నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయపడుతుంది. ఆస్తమాతో బాధపడే వారు వీటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. మెగ్నీషియం శ్వాసకోశ కండరాలను కదలించగలదని వైద్యులు చెబుతున్నారు. మెగ్నీషియం లోపించడం వల్ల ఆస్తమా ఎక్కువయ్యే అవకాశం కూడా ఉంది. కనుక మెగ్నీషియం కలిగిన ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ముదురు ఆకుపచ్చ ఆకుకూరలు, గుమ్మడి గింజలు, అంజీర్, జీడిపప్పు, డార్క్ చాక్లెట్ వంటి వాటిల్లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది.

అవిసె గింజలు..: శక్తివంతమైన, ఆరోగ్యకరమైన ఆహారాల్లో అవిసె గింజలు ఒకటి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. వేయించిన అవిసె గింజలు లేదా సాధారణ అవిసె గింజల నూనెను 2 టేబుల్ స్పూన్ల మోతాదులో తీసుకోవడం వల్ల తీవ్రమైన ఆస్తమా కూడా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. విటమిన్ డి లోపం కూడా ఊపిరితిత్తుల పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తుంది. కనుక ఆస్తమాతో బాధపడే వారు శరీరంలో విటమిన్ డి లోపం లేకుండా చూసుకోవాలి. రోజూ శరీరానికి సూర్యకాంతి తగిలేలా చూసుకోవాలి. విటమిన్ డి సప్లిమెంట్స్ ను వాడాలి. అలాగే విటమిన్ సి వాయుమార్గాల్లో తాపజనక ప్రతిస్పందనలను, ఊపిరితీసుకోవడంలో ఇబ్బందులను తగ్గించడంలో సహాయపడుతుంది. కనుక విటమిన్ సి ఎక్కువగా ఉండే మామిడి, జామ, టమాట, బొప్పాయి, నారింజ, ఉసిరి వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకోవాలి.

అతిమధురం..: దీన్ని చైనీస్ వైద్యంలో ఎక్కువగా వాడతారు. ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడానికి, శ్వాస నాళాల్లో స్రావాలను తగ్గించడానికి, శరీరానికి బలాన్ని చేకూర్చడానికి దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. అతిమధురం వేళ్లతో చేసిన టీ శ్వాసనాళాల మార్గాలను సడలించడంలో సహాయపడుతుంది. అలాగే పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. దీనిలో ఉండే కర్కుమిన్ శ్వాసనాళాలను ప్రభావితం చేస్తుంది. రక్తనాళాలను విస్త రించి గాలి ప్రసరణను మెరుగుపరచడంలో పసుపు సహాయపడుతుం ది. ఎల్‌వోఎక్స్, సీవోఎక్స్ 2 అనే ఇన్‌ఫ్లామేటరీ ఎంజైమ్ ల పనితీరును కూడా పసుపు తగ్గిస్తుంది. ఒక గ్లాస్ నీటిలో పావు టీ స్పూన్ పసుపు, పావు టీ స్పూన్ మిరియాల పొడి కలిపి పరగడుపున తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శ్వాసకోస రుగ్మతల నుండి ఉపశమనం కలుగుతుంది. ఆస్తమాతో బాధపడే వారు మందులను వాడడంతో పాటు ఈ ఆహారాలను తీసుకునే ప్రయత్నం చేయాలి. వీటిని తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుంది. తీవ్రమైన ఆస్తమా నుండి ఉపశమనం కలుగుతుంది.

# నేత్రదాత కు సంతాప సభ



నేత్రదాత ముత్యాల రాయనర్సమ్మ కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, జిల్లా సలహాదారులు దేవీ లక్ష్మీనర్సయ్య, మండల అధ్యక్షులు పృథ్వీరాజ్ పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం , కన్నాల గ్రామ నివాసి నేత్రదాత సంస్మరణ సభను వారి కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, జిల్లా సలహాదారులు దేవీ లక్ష్మీనర్సయ్యలు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించినారు.

సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను కుమారుడు కోడలు లింగయ్య జయలక్ష్మి, మనుమలు మనుమరాండ్లు చంద్రశేఖర్ నిరోష, మహేందర్ మాన్విత , సురేందర్ స్రవంతి, సుమలత శ్రీనివాస్ లకు అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహాదారులు దేవీ లక్ష్మీనర్సయ్య, ప్రతినిధులు చింతకింది కనకయ్య,బొడ్డుపల్లి లక్ష్మణ్, పుప్పాల దయానంద్, కలవేని శ్రీనివాస్, ముత్యాల కనకయ్య, ఉదయ్ కుమార్,శేఖర్, సంతోష్, నవీన్ పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపినారు. సమాజ హితం కాంక్షించి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, పాలకుర్తి మండలం అధ్యక్షులు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఎకనామిక్ కారిడార్ రెడీ...

## ఏప్రిల్లో ప్రారంభానికి ముహూర్తం

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నగరాన్ని మధ్య భారతదేశంతో కలిపే హైదరాబాద్–ఇండోర్ ఆర్థిక కారిడార్ పనులు తుది దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఈ రహదారి అందుబాటులోకి రానుంది. దీనివల్ల ప్రస్తుతం పట్టే 18 గంటల ప్రయాణ సమయం కేవలం 11 గంటలకు తగ్గుతుంది. తెలంగాణలో 100 కిలోమీటర్ల మేర సాగే ఈ రహదారి.. సంగారెడ్డి నుండి బోధన్ మీదుగా మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుంది. పారిశ్రామిక నగరమైన ఇండోర్‌ను ఐటీ హబ్ హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించడం ద్వారా వాణిజ్య రంగానికి పెద్ద పీట వేయనున్నారు. నర్మదా నదిపై వంతెనలు, సొరంగాల నిర్మాణం పూర్తి కావస్తుండటంతో.. త్వరలోనే ఈ వేగవంతమైన ప్రయాణ సౌకర్యం ప్రజలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ నగరాన్ని మధ్య భారతదేశంలోని పారిశ్రామిక కేంద్రమైన ఇండోర్‌తో అనుసంధానించే హైదరాబాద్–ఇండోర్ ఆర్థిక కారిడార్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది మొదటి భాగంలో.. అంటే ఏప్రిల్ నాటికి ఈ రహదారి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నుంచి ఇండోర్ వెళ్లడానికి పట్టే సమయం 18 గంటల నుంచి కేవలం 11 గంటలకు తగ్గుతుంది. అంటే దాదాపు 7 గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ 695 కిలోమీటర్ల పొడవైన రహదారి మహారాష్ట్రలోని నాందేడ్, అకోలా వంటి నగరాల మీదుగా సాగుతుంది. తెలంగాణలో ఈ రహదారి సుమారు 100 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. మన రాష్ట్రంలో బోధన్, ఎల్లారెడ్డి మీదుగా సంగారెడ్డికి చేరుకుని.. అక్కడి నుంచి జాతీయ రహదారి 65 ద్వారా హైదరాబాద్‌కు అనుసంధానమవుతుంది. హైదరాబాద్ నగరం ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. ఈ కొత్త ఆర్థిక కారిడార్ రాకతో నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇండోర్ నగరం ఉత్తర భారతదేశానికి ప్రధాన రవాణా కేంద్రంగా ఉంది. ఈ రహదారి ద్వారా హైదరాబాద్‌కు ఇండోర్‌తో నేరుగా సంబంధం ఏర్పడటం వల్ల వస్తువుల రవాణా సులభతరం అవుతుంది. ముఖ్యంగా ఫార్మా



ఉత్పత్తులు, ఐటీ పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ సమయంలో ఉత్తరాది రాష్ట్రాలకు చేరవేయవచ్చు. దీనివల్ల హైదరాబాద్ పరిసరాల్లో మరిన్ని గిడ్డంగులు (గోడౌన్లు), రవాణా కేంద్రాలు ఏర్పడతాయి.తెలంగాణలో ఈ కారిడార్ సంగారెడ్డి వద్ద ముగుస్తుంది. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాంతీయ రింగ్ రోడ్డు కూడా సంగారెడ్డి మీదుగానే వెళ్తుంది. దీనివల్ల ఈ ఆర్థిక కారిడార్ నుంచి వచ్చే వాహనాలు నగరం లోపలికి రాకుండానే ఇతర జిల్లాలకు వెళ్లే వెసులుబాటు కలుగుతుంది. ఇది నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే కాకుండా.. సంగారెడ్డి, బోధన్ వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి భారీ ఊతం ఇస్తుంది.

ఈ రహదారి వెంబడి కొత్త పారిశ్రామిక మండలాలు ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన బోధన్, ఎల్లారెడ్డి వంటి చోట్ల చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడానికి పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారు. వేగవంతమైన రవాణా సౌకర్యం ఉండటం వల్ల తయారీ రంగానికి కొత్త ప్రాణం పోసినట్లవుతుంది. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ గురుద్వారాకు వెళ్లే భక్తులకు.. అలాగే మధ్యప్రదేశ్ వెళ్లే పర్యాటకులకు ఈ రహదారి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రయాణ సమయం తగ్గడం వల్ల పర్యాటకుల రాకపోకలు పెరిగిపర్యాటక రంగం ద్వారా ఆదాయం లభిస్తుంది. చివరిగా.. ఈ ప్రాజెక్టులో భాగంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో నిర్మిస్తున్న భారీ సొరంగాలు.. నర్మదా నదిపై వంతెనల నిర్మాణం వల్ల పనులు కొంత ఆలస్యమయ్యాయి. అయినప్పటికీ.. ఏప్రిల్ 2026 నాటికి ఈ రహదారిని ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్.. ఈ పేరు కేవలం ఒక నగరానికి మాత్రమే పరిమితం కాదు. ఇది చరిత్ర, సంస్కృతి, ఆధునికత కలగలిసిన ఒక మహా సామ్రాజ్యం. ఒకప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ గా ఉన్న ఈ నగరం, 2007లో 'గ్రేటర్' గా అవతరించింది. ఇప్పుడు ఆ గ్రేటర్ సరిహద్దులను కూడా చెరిపేస్తూ, ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి, దేశంలోనే అతిపెద్ద మెగా సిటీలలో ఒకటిగా అవతరించేందుకు సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన వార్డుల పునర్విభజన తుది గెజిట్ నోటిఫికేషన్, హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో ఒక చారిత్రక మైలురాయిగా నిలవనుంది.నిన్నటి వరకు 150 వార్డులకే పరిమితమైన జీహెచ్ఎంసీ పాలన, ఇప్పుడు రెండింతలై 300 వార్డులకు విస్తరించింది. పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వులతో నగర స్వరూపం పూర్తిగా మారిపోయింది. నగర శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో, ఈ విస్తరణ అనివార్యమైంది.అంకెల్లో ఈ మార్పును గమనిస్తే ఆశ్చర్యం కలగకమానదు. సుమారు 650 చదరపు కిలోమీటర్లు ఉన్న జీహెచ్ఎంసీ విస్తీర్ణం, తాజా విలీనంతో ఏకంగా 2,050 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. జనాభా పరంగా చూస్తే, 1.34 కోట్ల మంది ప్రజలు ఇప్పుడు ఒకే గొడుగు కిందకు, అంటే ఒకే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చారు. ఈ నిర్ణయంతో ఢిల్లీ, ముంబై వంటి మెట్రో నగరాల సరసన హైదరాబాద్ సగర్వంగా నిలబడనుంది.కేవలం భౌగోళిక విస్తరణ మాత్రమే ప్రభుత్వ లక్ష్యం కాదు. దీని వెనుక తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ అనే బృహత్తర ప్రణాళిక ఉంది. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రాంతమంతటినీ ఒకే యూనిట్‌గా మార్చడం ద్వారా ఏకీకృత పాలన, సమాన పన్నుల విధానం, మెరుగైన పౌర సేవలను అందించడమే దీని ఉద్దేశం. రాబోయే 2026–27 జాతీయ జనాభా గణనను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అంటే డిసెంబర్ 31 రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను మెరుపు వేగంతో పూర్తి చేసింది. దీనివల్ల భవిష్యత్తులో కేంద్రం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లు భారీగా



పెరిగే అవకాశం ఉంది.డిసెంబర్ 9న విడుదలైన ముసాయిదాపై ప్రజల నుంచి వెల్లువెత్తిన స్పందన, నగర పౌరుల చైతన్యానికి నిదర్శనం. రికార్డు స్థాయిలో 5,945 అభ్యంతరాలు రాగా, ప్రభుత్వం వాటిని సానుకూలంగా పరిశీలించింది. ఫలితంగా 30కి పైగా వార్డుల పేర్లు మారాయి. స్థానిక ప్రజల మనోభావాలకు అనుగుణంగా బాగ్ అంబర్‌పేట్, వనస్థలిపురం, మోండా మార్కెట్ తదితర చారిత్రక పేర్లను తిరిగి ఖరారు చేశారు. అలాగే నాలాలు, ప్రధాన రహదారులనే సరిహద్దులుగా మార్చుతూ, పాలనా సౌలభ్యం కోసం వార్డుల భౌగోళిక స్వరూపాన్ని సవరించారు.ఇంతటి భారీ ప్రక్రియలో రాజకీయ విమర్శలు సహజం. ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు ఈ విభజనను తమకు అనుకూలంగా ఓటర్లను విభజించుకోవడమేనని విమర్శించాయి. ఈ వ్యవహారం హైకోర్టు మెట్లెక్కినప్పటికీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 జిఉ ప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేయడంతో ప్రభుత్వానికి లైన్ క్లియర్ అయ్యింది. ఇది ప్రభుత్వానికి లభించిన నైతిక, న్యాయపరమైన విజయంగా భావించవచ్చు.నగరం విస్తరించినంత మాత్రాన సరిపోదు, పాలన ప్రజల ముంగిట ఉండాలి. 300 వార్డులను సమర్థవంతంగా నిర్వహించడం ఇప్పుడు ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు. దీనికోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కి, 30 సర్కిళ్లను 60కి పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. అంటే ప్రతి 5 వార్డులకు ఒక సర్కిల్ ఆఫీస్ ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారు. ఇది అమలైతే, పౌర సమస్యల పరిష్కారంలో జాప్యం తగ్గి, జవాబుదారీతనం పెరుగుతుంది.

## వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కురిక్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం



**చొప్పదండి ,తెలంగాణ దిశ:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామపంచాయతీ పాలకవర్గం వినూత్న కార్య క్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కడారి రేణుక అధ్యక్షతన పాలకవర్గం సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా పాలకవర్గం పలు తీర్మానాలను ఆమోదించారు.

గ్రామంలో కొత్తగా నల్ల కనెక్షన్ తీసుకునేవారు కేవలం ఒక్క రూపాయి చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామని, గ్రామంలో ఆడపిల్ల పుడితే రూ. 2016 బ్యాంక్ లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తామని పాలకవర్గం తీర్మానం చేసింది. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గ్రామప ంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు.

# అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న

**దాతల సహకారంతో 1712 రోజులుగా పేదలకు**

**అన్నదాన కార్యక్రమం**

**అన్నార్తుల పేదల అన్నదానానికి సహకారం**

**అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియ జేసిన మై**

**వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు**

**అన్నపూర్ణే! సదాపూర్ణే!**

**శంకర ప్రాణ వల్లభే!**

**జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీ చ పార్వతి**





**వేములవాడ,తెలంగాణ దిశ:** ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో1712 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీ గణపతి,రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు మరియు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో గత 3 సంవత్సరాలుగా అన్నదానానికి ప్రతీ సహకారం అంది స్తున్న జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు,పుట్టినరోజు సందర్భంగా చౌటి రాజేశ్వర్ శర్మ శ్రావ్య దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వర రావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు,శిరీష సాయిచంద్ర దంపతులు,శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని,ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ తోట రాజు సగ్గ రాహుల్ పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా

## రాజు వెడ్స్ రాంబాయి హీరోకు క్రేజీ ఛాన్స్..





అఖిల్ రాజ్.. పేరు వినగానే వెంటనే గుర్తుకు రాకపోవచ్చు కానీ, రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో రాజు పాత్ర అంటే మాత్రం ప్రేక్షకు లు వెంటనే గుర్తుపట్టేస్తారు. ఆ సినిమాలో ఎమోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో సహజమైన నటనతో ఆడియన్స్‌ను ఆకట్టుకున్న ఈ యువ హీరో, తన నటనా సత్తాను చాటాడు. అంతకుముందే పలు షార్ట్ ఫిలిమ్స్‌లో నటించి అనుభవం సంపాదించిన అఖిల్ రాజ్‌కు రాజు వెడ్స్ రాంబాయితోనే బ్రేక్ వచ్చిందని చెప్పాలి. ఇక తాజాగా విడుదలైన ఈషా సినిమాతో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు అఖిల్ రాజ్. ఈ వరుస విజయాలతో ఇప్పుడు అతడికి అవకాశాలు క్యూ కడుతున్నాయనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం అఖిల్ రాజ్ ఓ క్రేజీ ఆఫర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ ఒకటి తెరకెక్కించనున్న కొత్త సినిమాలో అతడు హీరోగా నటించనున్నాడట. ఇందులో మరో ప్రత్యేక ఆకర్షణ ఏంటంటే.. స్టార్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించనుందనే వార్త.కెరీర్ ఆరంభ దశలోనే అనుపమ లాంటి క్రేజీ హీరోయిన్‌తో నటించే అవకాశం రావడం అఖిల్ రాజ్‌కు పెద్ద అడ్వాంటేజ్‌గా మారనుందని సినీ వర్గాలు అంటున్నాయి.

ఈ సినిమాను ప్యూర్ ఎమోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందించనున్నట్లు సమాచారం. దర్శకుడు ఎవరన్నది ఇంకా అధికారికంగా వెల్లడించకపోయినా, కథకు మాత్రం అఖిల్ రాజ్ ఇప్పటికే ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని టాక్ నడుస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే,

త్వరలోనే షూటింగ్ ప్రారంభమై వచ్చే ఏడాది సమ్మర్‌లో సినిమా విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఈ సినిమా హిట్ అయితే, టాలీవుడ్‌కు మరో క్రేజీ యంగ్ హీరో రెడీ అయినట్టేనని అభిమానులు విశ్వసిస్తున్నారు.అయితే ఇప్పటికే అఖిల్ రాజ్ ఆచితూచి ప్రాజెక్టులు ఎంపిక చేసుకుంటున్నట్టు తెలుస్తుంది. మనోడికి మంచి భవిష్యత్ ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ - స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం.శిరీష్-నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్- లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.

## పెళ్లి ఎప్పుడో చెప్పిన జాన్వీ కపూర్..!



అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ బ్యూటీ జాహ్నవి కపూర్ ఎట్టకేలకు తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ఊహాగానాలపై స్పంచిందింది. శిఖర్‌పహారియాతో పెళ్లి వార్తలు తెగహల్‌చల్ చేస్తున్న వేళ.. ఈ వార్తలన్నింటికి చెక్ పెట్టింది. పెళ్లికి ఇంకా సమయం ఉందని.. ప్రస్తుతం తన దృష్టి అంతా నటనపైనే ఉందని స్పష్టం చేసింది. ఇటీవల ముంబయిలో జరిగిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సందర్భంగా జాన్వీ మీడియాతో మాట్లాడింది. ఈ సందర్భంగా 'మీ పెళ్లి ఎప్పుడు ' అనే ప్రశ్న ఎదురైంది. దీనికి జాన్వీ స్పందిస్తూ.. 'ఇప్పుడంతా నా కెరీర్ మీదే ఫోకస్ ఉంది. పెళ్లికి సమయం ఉంది' అంటూ బదులిచ్చింది. అయితే,శిఖర్ పహారియాతో జాన్వీ రిలేషన్‌లో ఉన్నట్లుగా గతకొంత కాలంగా వార్తలు వస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ పలు ఈవెంట్లకు కలిసి రావడం, ఆమెఫోన్ స్పీడ్ డయల్‌లో శిఖర్ పేరు ఉండడం, 'శిఖు' పేరుతో ఉన్న నెక్లెస్ ఆమె ధరించడంతో ప్రస్తుతం ఇద్దరు రిలేషన్‌లో ఉన్నారని.. త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని వార్తలు వచ్చాయి. ఈ తాజా ఈవెంట్‌లో శిఖర్ పేరును ప్రస్తావించకపోయినా.. పెళ్లి వార్తలపై జాన్వీఓక్లియర్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఇదే తొలిసారి. ఇక జాన్వీ సినిమాల విషయానికి వస్తే శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' సినిమాలో జాన్వీ వరుణ్‌ధావన్‌తో కలిసి నటిస్తున్నది. ఈ సినిమా అక్టోబర్2న థియేటర్లలో విడుదల కానుంది. అలాగే, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తోతెలుగులో 'పెద్ది' సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

## డార్లింగ్' తర్వాత మళ్లీ అదే ఫన్.. వైరల్ అవుతున్న మారుతి కూతురు





యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనగా, ఇటీవల గ్రాండ్‌గా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. 'బాహుబలి', 'సలార్', 'కల్కి' లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాలతో ప్రభాస్ స్టార్‌డమ్ మరో స్థాయికి చేరిన సంగతి తెలిసిందే. అయితే ప్రభాస్‌లోని కామెడీ టైమింగ్‌ను వెండితెరపై చూసి చాలా కాలమే గడిచిపోయింది.చివరిసారిగా 'డార్లింగ్' చిత్రంలో ప్రభాస్ తన ఫన్ యాంగిల్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాడు. దాదాపు 15 ఏళ్ల తర్వాత, మళ్లీ అదే స్థాయిలో కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రభాస్ కనిపించనున్నాడనే టాక్‌తో 'రాజా సాబ్'పై అంచనాలు భారీగా పెరిగాయి. పండగ సీజన్‌లో విడుదల కావడంతో ఈ సినిమా ఓ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉండగా, 'రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో జరిగిన ఓ ఆసక్తికర ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న మారుతి కుమార్తె హియా దాసరి, ఈవెంట్‌లో ప్రభాస్‌ను పలకరిస్తున్న వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ప్రభాస్ కూర్చుని ఉండగా వెనుక నుంచి వచ్చిన హియాను ఆయన ఎంతో ఆప్యాయంగా రిసీవ్ చేసుకుని మాట్లాడిన తీరు అభిమానుల మనసులను గెలుచుకుంది.

ఈ మధురమైన క్షణాలను హియా స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, "హీరో గారు మీరు నిజంగా ఎంతో మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి" అంటూ ఎమోషనల్ పోస్ట్ చేసింది. దీనిపై దర్శకుడు మారుతి కూడా లవ్ ఎమోజీలతో రియాక్ట్ అయ్యారు. అంతేకాదు, ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న నిధి అగర్వాల్ కూడా ఈ పోస్ట్‌పై స్పందించడం విశేషం. 'రాజా సాబ్' చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఫన్, రొమాన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం, ప్రభాస్ అభిమానులకు నిజమైన పండగ కానుక అవుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే%@% 'డార్లింగ్' తర్వాత ప్రభాస్ కామెడీ మ్యాజిక్‌ను 'రాజా సాబ్' ఎంత స్థాయిలో రిపీట్ చేస్తాడనేది చూడాలి.

## మృణాల్ బ్యూటీ సీక్రెట్ ఇదే..!



'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్. అభినయంతో పాటు సహజ సౌందర్యంతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. చాలామంది బయటకు వచ్చిన సందర్భాల్లో మేకప్ లుక్‌లో కనిపిస్తుంటారు. కానీ, వారికి భిన్నంగా మృణాల్ మాత్రం నేచురల్‌గానే కనిపిస్తుంది. ఈ బ్యూటీ చర్మం ఎప్పుడూ కాంతివంతంగానే మెరుస్తూ ఉంటుంది. అయితే, తన బ్యూటీ సీక్రెట్‌ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో మృణాల్ తాను రాత్రి పడుకునే ముందు ముఖానికి ఓ ఆయిల్‌ను అప్లయ్ చేసుకుంటానని చెప్పింది. ఆ ఆయిల్ వాడటాన్ని తన తల్లి సలహాతోనే ప్రారంభించానని చెప్పింది. అదే విషయాన్ని తల్లిని అడిగి మరింత వివరించాలన కోరింది. ఇంతకీ ఆ నూనే ఖరీదైన దేమీ కాదు. అందరూ వినియోగించే బాదం నూనే అని చెప్పింది. తన తల్లి సూచించిన ఈ చిట్కా తన చర్మానికి విశేషమైన కాంతిని ఇస్తుందని మృణాల్ చెప్పుకొచ్చింది. బాదం నూనెలో విటమిన్-ఈ, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఇతర ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది సహజ మాయిశ్చరైజర్‌లా పని చేస్తుంది. అంతేకాక, యాంటీ-ఏజింగ్ లక్షణాలు ఉండటం వల్ల చర్మం యువకంగా కనిపించడానికి తోడ్పడుతుంది. వయస్సు ప్రభావాలు తొందరగా కనిపించకుండా అడ్డుకుంటుంది. ఇక కళ్ల కింద కనిపించే నలుపు వలయాలు, చర్మం ఉబ్బినట్లు కనిపించే సమస్యలకు కూడా బాదం నూనె సమర్ధంగా పని చేస్తుంది. ఆ భాగంలో మృదువుగా మసాజ్ చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయని సౌందర్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. మృణాల్ ఖరీదైన కొనుగోలు చేయడం ఏమాత్రం నచ్చదట. ఖరీదైన బట్టలు కొనుగోలు చేసినా వాటితో ఎలాంటి ఉపయోగం లేకుండా దాచి ఉంచాల్సి వస్తుందని అభిప్రాయపడింది.

ఇప్పటి వరకు తాను కొనుగోలు చేసిన ఖరీదైన డ్రెస్ రూ.2వేలు మాత్రమేనని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. స్టార్ హీరోయిన్ అయినా తక్కువ ధరల్లోనే డ్రెస్‌లు కొనుగోలు చేస్తానని చెప్పడంతో అందరూ షాక్ అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ మూవీ ఈవెంట్స్, ఇతర ఫంక్షన్లకు హాజరైన సందర్భంలోనే ఖరీదైన వస్త్రాలను ధరిస్తుండగా.. వాటిని రెంట్ తీసుకొని ధరిస్తుందట.

భారీ ధర దుస్తులను కొనుగోలు చేయడం నచ్చదని.. బదులుగా ఆ డబ్బులను ఫుడ్, ప్రాపర్టీస్ కొనుగోలు చేసేందుకు ఖర్చు చేస్తానని చెప్పడం విశేషం. మృణాల్ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. మృణాల్ మరాఠి కుటుంబంలో పుట్టి పెరిగింది. 2012 ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కెరియర్ ప్రారంభంలో టీవీల్లో నటించింది.

## రామ్ చరణ్ 'పెద్ది' చిత్రంలో 'అప్పలసూరి'గా జగపతిబాబు...



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా నుంచి చిత్రబృందం ఒక కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు పోషిస్తున్న పాత్రను, ఆయన ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ సినిమాలో జగపతిబాబు 'అప్పలసూరి' అనే శక్తివంతమైన, ప్రభావవంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటన మరోసారి మాస్టర్‌క్లాస్‌గా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో జగపతిబాబు తనదైన విలక్షణమైన లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. అసలు, ఆ పోస్టర్ లో ఉన్నది జగపతిబాబే అనేలా ఆయన మేకప్ ఉంది. ఈ పాత్ర సినిమాకు చాలా కీలకంకానుందని తెలుస్తోంది. ఈపాన్-ఇండియా చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ ఓ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను వ ృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215